ANDHRA JYOTI. VIJAYAWADA. Regd. No. H 543

★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12/490

చందా రేట్లు

	సబ్‌ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 318 | విజయవాడ, మే 23, 1970 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

ఎరువుల రవాణా కుంభకోణం

సర్వాప్తు కేంద్ర నేరపరిశోధక శాఖకు అప్పగింత

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటన

జిల్లా మార్కెటింగ్ సంఘాలపై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం విచారించగలదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 22 —

ఎరువుల రవాణా కుంభకోణం వ్యవహారం కేంద్ర నేర పరిశోధక శాఖకు అప్పగించడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది.

శ్రీ పి. తిమ్మారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా (1967-69) వున్నప్పటి కాలంలో ఈ ఎరువుల రవాణా కుంభకోణం జరిగినట్టు చెప్పబడుతున్నది.

కొన్ని జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సంఘాలలో ఎరువుల వ్యవహారంలో జరిగిన అవకతవకలను గురించి రాష్ట్రఅవినీతి నిరోధక శాఖ దర్యాప్తు కొనసాగించవలసి ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడు తెలిపారు.

ఎరువుల రవాణా కుంభకోణం వ్యవహారం కేంద్ర నేరపరిశోధకశాఖ దర్యాప్తుజరపడానికి అంగీకరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

రాష్ట్ర అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఈ అవక తవకలను గురించి పేర్కొన్నది.

స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ రత్నసభాపతి రాష్ట్ర అసెంబ్లీలోను, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య పార్లమెంటులోను ఈ సమస్యను లేవనెత్తారు.

ఎరువుల రవాణా కుంభకోణం వ్యవహారం కేంద్ర నేరపరిశోధకశాఖ దర్యాప్తుజరపడానికి అంగీకరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ప్రతిపక్ష కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, మే 22 — దేశంలో రాజకీయ పరిస్థితిని పరిశీలించడానికి ప్రతిపక్ష కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రెండు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

ప్రతిపక్ష కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ సమావేశానికి ఆహ్వానించారు.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి శ్రీ కామరాజ్ మినహా సీనియర్ నాయకులందరూ హాజరైనారు.

తమిళనాడు అసెంబ్లీకి జరుగనున్న ఉపఎన్నిక ప్రచారంలో వున్నందువల్ల శ్రీ కామరాజ్ ఈ సమావేశానికి హాజరుకాలేదు.

దేశంలో ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో పార్టీ పరాజయాలకుగల కారణాలను గురించి ఈ సమావేశంలో క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

ఎగుమతి, దిగుమతి వాణిజ్యం

జాతీయకరణకు రాజ్యసభలో శ్రీ మోహన్‌ధారియా సూచన

న్యూఢిల్లీ, మే 22 — ఎగుమతి దిగుమతి వాణిజ్యాన్ని పూర్తిగా ప్రభుత్వం తీసుకొనాలని అఖిల భారత కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా నేడు రాజ్యసభలో కోరారు.

విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ పని చేస్తున్న తీరుపై జరుగుతున్న చర్చలో

(మిగతా 8 వ కాలంలో)

ఎ.ఐ.సి.సి.కి నాల్గు జోనల్ సెక్రటేరియట్‌ల ఏర్పాటు

పి. సి. సి. కార్యకలాపాల సమన్వయానికి అవసరమని శ్రీ సంజీవయ్య కమిటీ సిఫారసు

అధికార కాంగ్రెసుకు అనుబంధంగా యువజన, కార్మిక, మహిళా విభాగాలను పునర్నిర్మించాలని కూడా సూచన

న్యూఢిల్లీ, మే 22 —

దేశంలో నాలుగు జోనల్ సెక్రటేరియట్‌లను ఏర్పాటుచేసి, ప్రతి జోన్‌కు ఎ.ఐ.సి.సి. సెక్రటరీని నియమించాలని, ఆ సెక్రటేరియట్స్ అలా జోన్‌లలోని పి.సి.సి.ల కార్యకలాపాలను సమన్వయపరచాలని అధికార కాంగ్రెసు ఉప సంఘం సిఫారసు చేసింది.

కాంగ్రెసు మాజీఅధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన నియమించబడిన కాంగ్రెసుపునరుజ్జీవనసంఘం ఈ సిఫారసులు చేసింది.

అధికార కాంగ్రెసుకు అనుబంధంగావున్న యువజన, మహిళ, కార్మిక సంఘాలను ఇనప్పటికీకరించాలని ఆ కమిటీ సూచించింది.

ఆ కమిటీ సమర్పించిన సమగ్రమైన నివేదికలో కొత్తగా యువజన సంస్థను, భారతీయ మహిళా కాంగ్రెసు పేరుతో కొత్త సంస్థను ఏర్పాటుచేయాలని ఆ సంఘం పేర్కొన్నది.

ఎ. ఐ. సి. సి సెక్రటేరియట్‌ను ఉప సర్వవ్యవస్థీకరించాలని కొత్తవ్యవస్థలో అయిదు ప్రధానమైన శాఖలు—రాజకీయ, ఆర్థిక సంస్థ కార్యకలాపాలు, పార్లమెంటరీ ఎన్నికలు—వుండాలి అని ఆ సంఘం సిఫారసు చేసింది. ఈ కొత్త శాఖలన్నీ ఒక ప్రధాన కార్యదర్శి క్రింద పనిచేయాలని కూడా సూచించారు.

ప్రస్తుతం వున్న యువజన విభాగం స్వతంత్రంగా వ్యవహరిస్తున్నప్పటికీ దానిప్రభావం యువకులపై తగినంతగా లేదని వారు తమ నివేదికలో సూచించారు.

నాలు జోనల్—దక్షిణ, పశ్చిమ, తూర్పు, మధ్య-సెక్రటేరియట్‌లు వుండాలని సూచించారు.

దక్షిణ మండలం సెక్రటేరియట్ కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూర్, మహారాష్ట్ర, గోవా, పుదుచ్చేరి పి. సి. సి. ల వ్యవహారాలను చూడాలని సూచించారు.

పశ్చిమ జోన్ : గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, హరియానా, ఢిల్లీ.

తూర్పు జోన్: మణిపూర్, త్రిపుర, మేఘాలయ, అస్సాం, పశ్చిమ బెంగాల్, నీఫా.

సెంట్రల్ జోన్: ఉత్తరప్రదేశ్, బీహార్ మధ్యప్రదేశ్, ఒరిస్సా

(మిగతా 4వ పేజీలో)

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 22—విజయవాడలో నేటి గరిష్ఠ-ఉష్ణోగ్రత 103.6 ఫారెన్‌హైట్ డిగ్రీలు వున్నది.

హైదరాబాద్‌లోని నేటి ఉష్ణోగ్రత 108

సత్యనారాయణ నాయకత్వాన నక్సలైట్ల దాడి

శ్రీకాకుళం జిల్లాలో ఒకని దారుణహత్య

కటక్, మే 22— ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం జిల్లాలో మే 11 వ తేదీన నక్సలైట్లు ఒకని చిత్రహింసకోసి చంపినట్లు నేడు ఇక్కడికి అధికారపూర్వకంగా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

వ్రముఖ నక్సలైట్ నాయకుడు ఎ. సత్యనారాయణ నాయకత్వాన దాదాపు 150 మంది అతివాదులు తమ గురించి పోలీసులకు సమాచారం అందజేస్తున్నారనే అనుమానంతో ఒకని ఇంటిపై దాడిచేసి, యజమానిని హత్య చేసినట్లు తెలియవచ్చింది.

ఈ సంఘటన సీతాంతపురం పోలీసు స్టేషన్ అధీనంలోని పనసభద్ర గ్రామంలో జరిగింది.

నక్సలైట్లు తుపాకులతో, బాంబులతో దాడిచేశారు. కాని వారు ఈ ఆయుధాలను ఉపయోగించలేదు.

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ పోలీసులు దాదాపు ఒక ఏడాది నుంచి సత్యనారాయణ కోసం గాలిస్తున్నారు. కాని అతను ఇంతవరకు పట్టుబడలేదు.

(4 వ కాలం తరువాయి)

పార్లాంటూ జరిపి ఆర్థిక వ్యవస్థ మెరుగు పడాలంటే, వాణిజ్యంలో ప్రయివేట్ పార్టీలను తొలగించాలని అయన చెప్పాడు.

విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖ పనిచేసే తీరును పరిశీలించడానికి నిపుణుల సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ ధారియా కోరారు.

పారిశ్రామిక శిక్షణ కేంద్రంపై నక్సలైట్ల దాడి

హౌరా జిల్లాలో

కలకత్తా, మే 22 — హౌరా జిల్లాలో జోగిపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోవున్న ప్రాంతంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రంపై నిన్న ఉదయం నక్సలైట్స్ అని చెప్పబడే కొందరు విద్యార్థులు దాడిచేసి ప్రిన్సిపాల్ గదిని ధ్వంసంచేశారు.

టెలిఫోన్ తీగలను తెగగొట్టి, స్టోర్స్‌ను నిప్పు అంటించారు.

శిక్షణ కేంద్రానికి సంబంధించిన ఫైల్స్‌ను, ఇతర పత్రాలను కూడా తగులబెట్టారు.

దాదాపు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ కన్వీనరు శ్రీ డి. దేవరాజ్ ఉప్పు కోలాల్ జిల్లా కాంగ్రెసు కమిటీని రద్దుచేసి, శ్రీ వి. సీతప్ప కన్వీనర్‌గా అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసినట్టు బెంగుళూరు వార్త.

పశ్చిమ బెంగాల్ పట్టణంలో అల్లరి

పురూరియాలో మూడు వేలమంది గిరిజనుల దాడి: పోలీసు కాల్పులు

కలకత్తా, మే 22 — ఇక్కడికి సుమారు 240 కిలోమీటర్ల దూరంలోవున్న పురూలియా పట్టణంలో నిన్న నాయంత్రం నక్సలైట్ల నాయకత్వాన గిరిజన సమూహం దౌర్జన్య చర్యలకు పాల్పడగా, వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపినట్టు కనీసం ఇద్దరు గాయపడినట్టు అధికారరీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి

కాల్పులు జరిగిన చోట ఒకరు మరణించి వుండగా కనుగొన్నారని, అయితే ఆ వ్యక్తి మరణానికి కారణంపోలీసు కాల్పులుఅవునో కాదో ఇంకా తెలియరాలేదని ఈ వార్తలు వివరిస్తున్నాయి

దాదాపు మూడు వేలమంది సంతాల్స్ బల్లెములు, బాణాలతో పోలీసు బృందంపై దాడి జరిపారు. ముగ్గురు పోలీసులు గాయపడ్డారు.

బొద్ధపూర్ణిమ సందర్భంలో తమ పేడుకలు తమవుకొనడానికి బీహార్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల నుంచి పది వేల మందికి పైగా సంతాల్స్ ఒక కొండమీద గుమిగూడారు.

కొందరు స్థానిక నక్సలైట్లు కూడా ఉత్సవానికి వచ్చారు. దాదాపు మూడు వేలమంది సంతాల్స్ నక్సలైట్ల ప్రోత్సాహంతో కొన్ని వారా దుకాణాలపై దాడిచేసి వాటిని తగులబెట్టారు.

పోలీసు బృందం జోక్యం చేసికొని, శాంతిని కాపాడడానికి ప్రయత్నించినప్పుడు వారిపై గిరిజనుల గుంపు దాడి చేసింది. పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. తర్వాత కాల్పులు జరిపారు.

పట్టణంలో కొన్ని వేలమంది గిరిజనులు కోపావేశులై సంచరిస్తూ వున్నందున పరిస్థితి ఉద్రిక్తంగానే వుంది. పోలీసులు పట్టణంలో గస్తీ తిరుగుతున్నారు.

ఇండో - భూటానీస్ చర్చల ప్రాధాన్యం

థింపూ వర్గాల వివరణ

థింపూ, మే 22 — భూటాన్ రాజుకు, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నాయకత్వానగల భారత ప్రతినిధివర్గానికి మధ్య నేడు ఇక్కడి ఇండో-భూటానీస్ సంబంధాలపై, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం పొందాలన్న భూటాన్ ఆకాంక్ష గురించి చర్చలు ప్రారంభం కానున్నాయి.

శ్రీ సింగ్ ఇక్కడి మూడు రోజులు వుండి, భూటాన్ రాజుతో మూడు సమావేశాలు జరిపి, ఉభయ దేశాల మధ్య భావి సంబంధాలను నిర్ణయించగల పెక్కు అంశాలపై భూటాన్ అభిప్రాయాలను క్షుణ్ణంగా తెలుసుకొనగలరని భావిస్తున్నారు.

సంయుక్త సోషలిస్టు వార్తి, పి.ఎస్.పి. ల కలయిక

దేశంలోని అస్థిర పరిస్థితి దృష్ట్యా అవసరమని ఉభయ పక్షాల నాయకుల అభిప్రాయం

ఉమ్మడి వ్యూహంపై సంప్రతింపులు కొనసాగగలవని శ్రీ ఎన్. జి. గోరే వివరణ

న్యూఢిల్లీ, మే 22 —

దేశంలోని అస్థిర పరిస్థితి దృష్ట్యా, అభివృద్ధి నిరోధకమైన, మతదురహంకార హరితమైన శక్తుల అవతరణ దృష్ట్యా పి. ఎస్. పి, ఎస్. ఎస్. పి. లు కలవాలని ఉభయ పార్టీల నాయకులు అభిప్రాయపడుతున్నట్టు పి. ఎస్. పి. చైర్మన్ శ్రీ ఎన్. జి. గోరే నిన్న వెల్లడించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ విలీనం సమస్యపై నిన్న ఇక్కడ తిరిగి సంప్రతింపులు ప్రారంభమయ్యాయి. ఈ సంప్రతింపులు దాదాపు గంటన్నర సేపు జరిగాయి.

ఇతర విషయాలతో తమ సంబంధాలు, శాసనసభలోను, వెలుపల అనుసరించవలసిన ఉమ్మడి వ్యూహం మున్నగు అంశాలపై సంప్రతింపులు కొనసాగగలవని శ్రీ గోరే తెలిపారు.

ప్రజా సోషలిస్టుపార్టీ తరపున శ్రీ గోరే, శ్రీ ప్రేమ్‌దాసన్, సంయుక్త సోషలిస్టుపార్టీ తరపున శ్రీ కర్పూరి ఠాకూర్, శ్రీ అర్జున్ అరోరా, శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీ రామ్‌సేవక్ యాదవ్‌లు పాల్గొన్నారు.

శ్రీ కొత్త రఘురామయ్య

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ చీఫ్‌విప్‌గా తిరిగి నియామకం

న్యూఢిల్లీ, మే 22 — అఖిల భారత కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ చీఫ్‌విప్‌గా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను తిరిగి నియమించారు.

పార్టీ చీఫ్‌విప్‌గా రాజ్యసభలో శ్రీ ఓమ్ మెహతా వుంటారు.

లోకంతీరు

"అక్కడెక్కడో గ్రామ సర్పంచ్ పదవిని ఎనిమిది వేలకు పాడారట!"

"మంత్రి పదవులను కూడా వేలం పాడితే బావుంటుంది. నేనో రెండు కొనుక్కుంటాను."

భానోదయ ఎంటర్‌ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్ వారిచే

పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు మొట్టమొదటి రి రోలింగ్ మిల్ ప్రారంభించబడినది

ప్రారంభ దశలో 6 మి.మీ, 10 మి.మీ, 11 మి.మీ, 12 మి.మీ, 15 మి. మీ. మరియు 16 మి. మీ. M.S రాడ్స్ తయారుచేయబడును.

: పూర్తి వివరాలకు :

భానోదయ ఎంటర్‌ప్రైజెస్ [ప్రై] లిమిటెడ్

[illegible] గుంటూరు జిల్లా ఫోను : 6938

[illegible] విజయవాడ ఫోను : 7557



మంచి పొగాకుతో మంచి సిగరెట్టు

పనామా ఒక మంచి సిగరెట్టు

నిపుణులచే శ్రేష్ఠమైన మంచి సువాసనగల క్రొత్త వర్జినియా పొగాకులను ఏరి చేయబడినది. అది మీ పనామా. అనుభవించి ఇతరులకు ఇచ్చుటకూ తగినది.



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P)-671 Tel Greens Advtg.

1970 మే 23 శనివారం
శ్రీ సాధారణనామసంవత్సర వైశాఖ బ॥ తిదియ
విదియ: ఉ॥ 6-16 తదియ: తె॥ 4-50 మూల: రా॥ 2-03
వర్జ్యం: రా॥ 10-30 నుంచి 12-07 వరకు

1970 మే 24 ఆదివారం
శ్రీ సాధారణనామ సంవత్సర వైశాఖ బ॥ చవితి
తదియ: రా॥ 2-45 పూర్వాషాఢ: రా॥ 12-52
వర్జ్యం: ఉ॥ 11-14 నుంచి 12-45 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అణురూప దర్శనం

అణువును కంటితో చూడడం అసంభవమని నిన్న మొన్నటి వరకు శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇప్పుడు అణువును ప్రత్యక్షంగా చూడగలిగాం. పరోక్షంగా — దాని ఛాయా చిత్రం ద్వారా — చూడడం సాధ్యపడింది.

వైజ్ఞానిక రంగంలో అసంభవ మనుకున్నవి ఎన్ని సంభవం కాలేదు? మానవుడు చంద్రమండలంపై కాలుమోపడం అసంభవాలలో ఒకటిగా ఇరవై ఏళ్ళ క్రిందట కూడా పెక్కుమంది భావించలేదా? ఈ నాడు ఈ అద్భుత కార్యాన్ని మానవులు ఒకటికి రెండు పార్లు సంభవం చేయలేదా?

చంద్రలోక యాత్రవలె సాహసోపేతమైనది కాకపోవచ్చుగాని, అణువును ఫొటో తీసి చూడడం దాని కంటె తక్కువ వైజ్ఞానికి విజయం కాదు. ఈ విజయాన్ని అమెరికన్ పౌరుడు, బ్రిటిష్ జాతీయుడు అయిన డాక్టర్ ఆల్బర్ట్ క్రూవే చికాగో విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళపాటు జరిపిన పరిశోధనల ఫలితంగా సాధించాడు.

విశ్వంలోని ప్రతి వస్తువు అణువులతో నిర్మితమైంది. ఒక వస్తువును ముక్కలు ముక్కలుగా ఛేదిస్తూ పోగాపోగా, ఇక ఛేదించడానికి వీలులేనంతగా మిగిలే శకలాన్ని ప్రాచీన హిందువులు అణువు అని, గ్రీకులు "యాటం"అని అన్నారు. మన ప్రాచీనులు వైశేషికం మొదలైన దర్శనాలలో అణువును ప్రస్తావించడం చూచి, అణు విజ్ఞానం మనకు క్రొత్తది కాదని వాదించే ఛాందసులు లేకపోలేదు. కాని మన పూర్వులు ఊహించిన అణువు వేరు; ఈనాటి శాస్త్రజ్ఞులు గణిత, భౌతిక సిద్ధాంతాల ద్వారా, ప్రయోగాల ద్వారా ఆవిష్కరించిన అణువు వేరు.

ఉదాహరణకు మన పూర్వులు అణువు పరిమాణాన్ని గురించి చెప్పినది చూడండి: గాలిలో మనకు కనబడని దూళిరేణువు లుంటాయి. సూర్యకాంతి కిటికీ సందులో నుంచి గదిలో పడుతున్నప్పుడు ఈ రేణువులను చూడవచ్చు. అటువంటి ఒక రేణువులో ఆరవ వంతు అణువు అని మన పూర్వులు ఊహించారు.

నిజానికి, దూళిరేణువులో ఆరవ వంతు కాదు, ఆరు వేల వంతులలో ఒక వంతు కూడా అణువు కంటె పెద్దదే. సెంటిమీటరును పది కోట్ల భాగాలుచేస్తే ఒక భాగమంత వుంటుంది ఒక అణువు వ్యాసార్థం (రేడియస్).

గ్రీకు తత్వవేత్త డెమొక్రిటస్ కూడా అణువును గురించి ఇదే విధంగా తప్పుగా ఊహించాడు. ఇక ఛేదించడానికి వీలులేనిది "యాటం" అని అతడన్నాడు. కాని, ఆధునిక శాస్త్రవేత్తలు కనుగొన్నదాన్ని బట్టి "యాటం" ఏకైక శకలం కాదు. అది కొన్ని శకలాల సముదాయం. యురేనియం అణువును తీసుకుంటే, దాని కేంద్రంలో 92 ప్రోటాన్ శకలాలు, 143 న్యూట్రాన్ శకలాలు వుండగా, ఆ కేంద్రం చుట్టూ 92 ఎలక్ట్రాన్ శకలాలు పరిభ్రమిస్తూ వుంటాయి. ఇన్ని శకలాలు కలిస్తే ఒక యురేనియం అణువు ఏర్పడింది. అందుచేత డెమొక్రిటస్ ఊహించినటు అణువు అచ్ఛేద్యం కాదు. అది మరింత చిన్న శకలాలతో నిర్మితమైంది. అణుకేంద్ర విచ్ఛేదనంవల్లనే కాబ్బా అణ్వస్త్ర నిర్మాణం సాధ్యపడింది.

ఏమైనా, రోదసీ విజ్ఞానంవలె, జీవకణ విజ్ఞానంవలె ఈనాడు అణు విజ్ఞానం అనంతంగా పురోగమిస్తున్నది. అణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ శకలాలు మాత్రమే వున్నవని ఇటీవలివరకు శాస్త్రవేత్తలు అనుకున్నారు. కాని, ఈనాడు రెండు వందల రకాలకు పైగా అణ్వంతర శకలాలను (సబ్ యాటమిక్ పార్టికిల్స్) శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఈ అణు విద్యా పురోగతి మానవునికి ఏ ఉజ్జ్వల భవిష్యత్తును ప్రసాదించనున్నదో మనం చెప్పలేము. అయితే, ఒకసారి సాధించిన విజ్ఞానం ఎన్నడు పుట్టి పోదని మాత్రం మనం చెప్పవచ్చు. అది నేను కాకపోతే మరికొంత కాలానికైనా ఏదో విధంగా నిత్యోపయోగంలోనికి రాకతప్పదు.

ఉదాహరణకు నిన్నటి వార్తనే చూడండి. నెంటిమీటరులోని పదికోట్ల భాగాలలో ఒక భాగమంత చిన్న వ్యాసార్థం కలిగిన అణువును ఒక శాస్త్రవేత్త ఫొటో తీశాడు. ఇందుకు అతడు ఉపయోగించిన పరికరం ఎలక్ట్రాన్ మైక్రాస్కోపు. మామూలు మైక్రాస్కోపులో వలె కాంతిని కాక, ఎలక్ట్రాన్‌లను వస్తువుపై ప్రసరిస్తారు. అవి ఆ వస్తువును దూసుకుని పోతూ దాని ఛాయను స్వీకరిస్తాయి. ఆ ఛాయను పెద్దది చేసి ఫొటో తీస్తారు. ఆ ఫొటోను మైక్రోగ్రాఫ్ అంటారు. అణువుల మైక్రోగ్రాఫ్‌లను తీయడానికి డాక్టర్ క్రూవే జరిపిన పరిశోధనకు 75వేల రూపాయలు మాత్రమే ఖర్చు అయిందట. ఆధునిక కాలంలో యుద్ధాలకు ఒక రోజులోఖర్చుచేసేదానిలో ఇది ఎన్నోవంతు! విజ్ఞానాభివృద్ధికై ఈమాత్రపు ఖర్చు ఒక లెక్కలోనిదా?

అణువును ఫొటో తీసే ప్రక్రియ ముమ్ముందు జీవరసాయన శాస్త్ర పరిశోధనకు ఉపయోగపడగలదని డాక్టర్ క్రూవే చెబుతున్నాడు. ఉదాహరణకు క్యాన్సర్ కణాలను, ఇతర జీవకణాలను పరిశోధించ వచ్చునట. జీవకణంలో జరిగే విచిత్రాలలో ఎన్నో ఇంకా నిగూఢంగానే వున్నాయి. వాటిని కనుగొనగలిగితే వ్యాధి నిదాన శాస్త్రానికి, వ్యాధి నిరోధక శాస్త్రానికి ఎంతైనా ఉపకరించవచ్చు. అది జరిగేలోగా, డాక్టర్ క్రూవే విజయాన్ని వైజ్ఞానిక చరిత్రలో మరొక అద్భుత ఘట్టంగానే మనం ఆహ్వానించాలి.

పశ్చిమబెంగాల్‌లో భూమి ఆక్రమణకు ప్రభుత్వం చర్యలు

మార్క్సిస్టు సభ్యుని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 22 — భూ కమతాల గరిష్ట పరిమితి చట్టం కింద పశ్చిమ బెంగాల్‌లో రైతులకు పంపిణీ చేసిన భూమిని "బలవంతంగా" తీసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వంయత్నించిన పక్షంలో పశ్చిమ ప్రాంతాలలో "సత్యాగ్రహం" జరగగలదని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ బిరేన్‌షాహ్ నేడు హెచ్చరించాడు.

భూ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చర్యలలో ఇది ఒకటని, ఈ చర్యలను అమలుజరిపితే గ్రామీణ ప్రాంతాలలో అశాంతి చెలరేగగలదని ఆయన అన్నాడు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రపతిపాలన క్రింద వున్నందువల్ల అక్కడ ప్రకటనను ముందుగా లోక సభలో చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం వెయిలు ప్రకటించడం సభా హక్కులను ఉల్లంఘించడమేనని శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ ముల్కా గోవిందరెడ్డి గారలు పేర్కొన్నారు.

అయితే ముందుగా తన అనుమతి తీసుకొనకుండా సదాహక్కుల సమస్య లేవనెత్తడానికి చైర్మన్ శ్రీ జి. ఎస్. వాకికి వీలుకలిగించాలి.

హరియానాలో కౌలుదార్ల తొలగింపు

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుని ఆరోపణ

న్యూఢిల్లి, మే 22 — హరియానాలోని ఖట్టర్‌లాల్ మంత్రివర్గం పెక్కు ప్రాంతాలలో భూస్వాములు పక్షపాతంతో భూములనుంచి రైతులను పెద్దఎత్తున తొలగిస్తున్నట్టు నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా ఆరోపించాడు.

భూముల నుంచి కౌలగించిన వారిలో హరిజనులు, సైనికుల కుటుంబ సభ్యులు కూడా వున్నట్టు ఆయన తెలియజేశాడు.

మే 17వ తేదీన హరియానాలో పోలీసులు రైతు స్త్రీలను దారుణంగా హింసించినట్లు శ్రీ గుప్తా ప్రస్తావించారు.

ఈ విషయమై వ్యవసాయమంత్రి సభ్యులయిన పక్షంలోగా ప్రకటన చేయాలని ఆయన కోరాడు.

కాశ్మీర్ సమస్యపై చైనా, పాకిస్తాన్‌ల వివాదం?

కాశ్మీర్ సమస్యపట్ల చైనా వైఖరిలో తీవ్రమైన మార్పు వచ్చింది. ఈ సమస్యపై చైనా, పాకిస్తాన్‌ల వైఖరి వాటిమధ్య వివాదానికి దారితీసేటట్లున్నది.

పాకిస్తాన్ కాశ్మీర్‌పై దాడి చేసింపని, కాశ్మీరీలు స్వయం నిర్ణయ హక్కు కలిగివారుగా పాకిస్తాన్ చెప్పుకొనబడిని 1956 లో చైనా ప్రధాని పీకింగ్‌లోని ఇండియా రాయబారికి చెప్పాడు. కాని, చైనా ప్లేటు మార్చి, ఇండియా కాశ్మీర్‌ను బలవంతంగా ఆక్రమించిందని 1959ఏప్రిల్ 26వ తేదీన ఒక అధికార పత్రంలో పేర్కొన్నది. చైనీయులు వివాద ప్రకటనలు పూర్తికే చేయడు వారి సంగతి తెలియని వారికి వాటిలో అర్థం కనిపించదు. కాని పైకి అవి అర్థరహితంగా కనిపించినా, వాటి అంతర్యం వేరే వుండనే వుంటుంది.

పాకిస్తాన్ దురాక్రమణ ద్వారా కాశ్మీర్‌లో ప్రవేశించింది. అందువల్ల దాన్ని కోరే హక్కు పాకిస్తాన్‌కు లేదని మొట్టమొదట చైనా వాదించింది. పోతే, కాశ్మీర్‌ను ఇండియా బలవంతంగా ఆక్రమించిందని చెప్పడం ద్వారా కాశ్మీర్‌పై ఇండియాకు కూడా హక్కు లేదని ఇప్పుడు చైనా అంటున్నదన్నమాట. మరి, ఇండియా, పాకిస్తాన్‌లు రెండింటికి కాశ్మీర్‌పై హక్కు లేకపోతే ఎవరికి వున్నట్లు? కాశ్మీర్‌పై తనకు హక్కు వున్నట్లు చైనా భావిస్తున్నదని ఊహించవలసి తున్నదేమో.

1962 లో ఇండియాతో సంఘర్షణ అనంతరమే చైనా కాశ్మీర్ స్వయం నిర్ణయ హక్కును బలపరుస్తున్నదని మనం అర్థం చేసుకోవాలి.

చైనాకు సన్నిహితం కావడంవల్ల ప్రయోజనం వున్నదని పాకిస్తాన్ అన్నదే గ్రహించింది. ఇందువల్ల ఇండియాను ఒత్తిడి పెడ వచ్చునని కూడా అది గ్రహించింది. కాశ్మీర్ విషయంలో చైనా తొడ్పాటును సంపాదించడమే అప్పట్లో పాకిస్తాన్ లక్ష్యం. కాశ్మీర్ స్వయం నిర్ణయ హక్కునైనా ఎవరు బలపరిస్తే వారు తన ప్రియమిత్రులని పాకిస్తాన్ అన్నట్టికి, ఇప్పటికి వరిగిపోస్తున్నది. కాశ్మీర్‌లో కనక పెద్దపైట జరిగితే, ప్రజలు తనకే వోటు చేస్తారని పాకిస్తాన్ ఆశిస్తున్నది.

కాశ్మీర్ స్వయంనిర్ణయం హక్కును ఏదైనా దేశం బలపరుస్తున్నదంటే, అది తనపట్ల అసక్తిపట్ల

న్యూఢిల్లీ లేఖ

కాదని, దానికి వేరే ప్రయోజనా లున్నవన్న విషయాన్ని పాకిస్తాన్ గమనించవలసి వుంటుంది.

సినో-పాక్ ఒప్పందం

కాశ్మీర్‌కు స్వయం నిర్ణయ హక్కు కావాలని చైనా కూడా కోరుతున్నది. అయితే, కాశ్మీర్‌ను పాకిస్తానుకు ఇవ్వడానికి చైనా అంగీకరిస్తుందా? కాశ్మీర్ పాకిస్తానుకు చెందాలని చైనా అభిప్రాయపడినట్లు చైనా ఇంతవరకు అనలేదు. కొంతకాలం క్రింం కాశ్మీర్ మీద భారతం విషయంలో చైనా, పాకిస్తానుల ఒప్పందం జరిగినప్పుడు కాశ్మీర్‌లో వ్యయిరిద్దపైన ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఈ ఒప్పందాన్ని తిరిగిదిద్దవచ్చునని చైనా అంగీకరించింది. పాకిస్తాన్ కాశ్మీర్‌పై దురాక్రమణ చేసింది. ఇండియా కాశ్మీర్‌ను బలవంతంగా ఆక్రమించింది చైనా లోగడ చేసిన ప్రకటనలు ఈ ప్రకటనలోపాటు కలిపివేసినితే, కాశ్మీర్‌పై ఇండియా పాకిస్తాన్‌లలో ఎవరికి హక్కు లేదని చైనా భావిస్తున్నట్టు అర్థమౌతున్నది.

స్వతంత్ర కాశ్మీర్

ఇలాంటి పరిస్థితులలో స్వతంత్ర కాశ్మీర్ వినా దానికి బలం చేకూరుతున్నది. స్వతంత్ర కాశ్మీర్‌కు పాకిస్తాన్ ఎప్పుడూ సుముఖంగానే వుంటూ వచ్చింది. అయితే, స్వతంత్ర కాశ్మీర్ కాగితంపై మాత్రమే వుంటుందని పాకిస్తానీ వారి ఆలోచన. కాశ్మీర్‌నుంచి ఇండియా సైన్యం ఒకసారి ఉపసంహరించుకో బడితే, ఇక ఎన్నటికీ అది కాశ్మీర్ కాదని, అప్పుడు తాను కాశ్మీర్‌ను ఆక్రమించుకొనడం సులభమని పాకిస్తాన్ ఆశిస్తుంది.

ఇప్పటి పరిస్థితులనుబట్టి పాకిస్తాన్ ఈ సమస్యపై తిరిగి ఆలోచించవలసి వస్తుంది. కాశ్మీర్ స్వయం నిర్ణయాధికారాన్ని కోరిన దేశాలలో చైనా ఒకటి. ఈ సందర్భంలోనే 1965 లో ఆర్డర్స్‌లో చైనా ప్రధాని చౌఎన్‌లైకి, చేస్ అబ్దుల్లాకు జరిగిన సమావేశం ప్రాధాన్యానికి వస్తుంది. ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయడంలో అప్పటి పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో కూడా ప్రముఖపాత్ర వహించారు. ఈ ఇద్దరి నాయకుల మధ్య ఏమి జరిగిందన్నది ఇప్పటికీ రహస్యంగానే మిగిలిపోయింది. కాశ్మీర్‌ను స్వతంత్రంగా చేయాలనే పరిష్కారం అబ్దుల్లాకు, ఫ్లెబిసైట్ ప్రాంతం వచ్చింది. చైనా తొడ్పాటుతో కాశ్మీర్ స్వతంత్రమైతే, పాక్ దొరబాటుదాన్ని దాని లోకి ప్రవేశించకుండా వుంటారా? కాశ్మీర్ స్వాతంత్ర్యాన్ని గ్యారంటీ చేయగలిగిన ఒకే ఒక దేశం చైనా. చైనా ఇప్పుడు అణ్వస్త్ర రాజ్యం. కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌ల తగాయిదా ఏర్పడితే చైనా దానిలోకి ప్రవేశించవచ్చు. చివరికి ఈసమస్య "ఫిల్లి-కోతుల "కథ"గా తయారయ్యేటట్టుగా వుంది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిట్ పట్టణం చైనావంచి వచ్చిన ఆయుధాలకు స్టోర్సుగా వున్నట్లు తెలియస్తున్నది. లొగిడమెరికన్‌లు నిర్వహించిన పాక్ వర్షం సైనిక స్థావరాలను నిర్వహించడానికి వందలాది చైనీయులు పాకిస్తాన్‌కు వచ్చారట. పాకిస్తాన్‌లో వున్న కాశ్మీరీలకు చైనీయులు గెరిల్లా యుద్ధంలో శిక్షణ నిస్తున్నారట. మరి, త్వరలో ఈ గెరిల్లాలు కాశ్మీర్‌పై పడతారా?

ప్రాజెక్టులకై భూములు కోల్పోయిన రైతుల దురవస్థ (1)

శ్రీరాం, రొంపేరు ప్రాంతంలో అటవీపాలెం, ఇటు ఈపూరుపాలెం ప్రక్కగా సముద్రానికి రెండు స్ట్రెయిట్ కట్స్ త్రవ్వకం ప్రారంభించడంతో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడానికి సరియైన చర్యలు తీసికోవడం అవసరం.

ఈ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు భూవసతి అంతగా లేని పేదప్రజలు. కొందరికి భూవసతి వున్నప్పటికి, పిట్టంబానికి ఒకటి రెండు ఎకరాలకు మించి లేదు. ఒక్కు గివినివారిపాలెం. కొత్తపేట ప్రాంతాలలో మాత్రం ఆ భూములు తొటవారిపాలెం పంపింగుస్కీము క్రింద పల్లపుగా లొనికి వచ్చాయి. ఆభూములనుపల్లపు సాగులోకితీసుకొని రావడానికి అక్కడ పేదప్రజలు ఎంతో వ్యయప్రయాసలకు గురికావలసి వచ్చింది. ఆ ప్రాంత మంతా ఇసుకదిబ్బలు కావడంతో పల్లపు భూములుగా మార్చడానికి రైతులు ఒక్కొక్క సందర్భంలో ఎకరానికి రెండువేల రూపాయల వరకు ఖర్చు పెట్టారు. ఆ భూములు పల్లపు సాగులోకి వచ్చి రెండు మూడుసంవత్సరాలే అయింది. అంతలోనే పంపింగు స్కీము బాగా పని చేయక, భూములకు సకాలంలో బారినంతనీరు అందక ఎండలు కూడా సరిగా పండలేదు. వ్యవసాయానికి పెట్టిన ఖర్చులు కూడా తిరిగి రాలేదు.

ఈ పరిస్థితులలో, ఆభూములలోని కొన్ని వందల ఎకరాలు ఈపూరుపాలెం స్ట్రెయిట్ కోసం స్వాధీనం చేసుకొనబడినాయి. అలా స్వాధీనం చేసికొనడంలో భూములపైనుంచి రెండవ ఎండు పేడకిగా తడితిరి ఎండలు కూడా చేసికొనకుండా పోయాయి.

శ్రీ

ప్రగడ కోటయ్య

నేను ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు బుద్ధవారిపాలెం రైతులు యాదవులు, హరిజనులు నన్ను కలుసుకొని వారి గోడును వివరించారు. మొత్తం గ్రామంలో 91 ఎకరాల వరకు ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నది. ఆ విధంగా భూములు కోల్పోయిన రైతుల సంఖ్య 61 వరకు వుందని చెప్పారు. అంతా యథరం. రెండెకరాల భూమిని కలిగినవారే. వారి భూములు ప్రభుత్వం స్వాధీనం చేసికోవటంతో ఆ రైతులందరు ఇప్పుడు చేతులు ముందుపెట్టుకొని కూర్చొన్నారు. చేతిలో వున్న వ్యవసాయవృత్తి చేజారిపోయింది. ప్రతిరోజుకి మరొక సమస్యం లేదు. వారందరు కంటతడిపెడ్తే, వారి దీనావస్థను గురించి చెబుతూవుంటే నేను జాలిపడ్డాను.

అయితే, నేను చేయగలిగిందేమంటుంది? భూములను నష్టపరిహారం, రీహేబిలిటేషన్ లేక ప్రభుత్వం చేతిలో డబ్బు వున్నప్పుడు ఇచ్చేమాట నిజం. కాని ఆ నష్టపరిహారం నష్టపోయిన ఎంటలను కూడా తగినంతయిస్తున్న సమర్థకం నాకు లేదు. ఆ భూములను స్వాధీనం చేసికొనే టప్పుడు కాళీ భూములనే నష్టపోయేటట్లు చేసి వుంటారు తప్ప, భూములపై గిలైదులను ఉదహరించి వుంటారని నేను అనుకోవడం లేదు. అయినా, ఈ విషయాన్ని ఒంగోలు కలెక్టరుకు వివేదించాను. ఆ విషయం విచారణ చేయిస్తామని వారు మాట ఇచ్చారు.

కాని, రైతులు కోరేది నష్ట పరిహారం డబ్బు రూపంలో వుండాలని కాదు. వ్యవసాయంపై ఆధారపడి బ్రతకాలి కాబట్టి, ప్రభుత్వపు భూములను పంజూరుచేయించమనే కోర్కె సమంజసం కాదని ఎవరన గలరు?

కొన్ని ప్రాజెక్టు ప్రాంతాలలో రైతులు మంచి స్వాధీనం చేసికొన్న భూములకు బదులు ఎకరానికి 34 లక్షల రూపాయలను కేటాయించి తుంది.

ఈ కారణంగాను, ఆ భూమి అంతా పల్లపు సాగుకు లగినదిగా వున్నందున అడవి నుంచి విడదీసి, ఆ ప్రాంతపు భూవసతి లేని పేదలకు పంచవలసిందన్న కోర్కెను నాటి ఒంగోలు సబ్-కలెక్టరు, గుంటూరు కలెక్టరు ఉభయులు వరిశీలించి, అది న్యాయమైన కోర్కెఅని అంగీకరించి, ఆ అడవిని (487 ఎకరాలు) భూవసతిలేని రైతులకు పంచాలని ప్రభుత్వానికి 1961 మే నెలలోనే సిఫారసు చేశారు. ఇంతలో ప్రభుత్వానికి బట్టితేలిందా!

భూవసతి లేని పేద ప్రజలతోపాటు రొంపేరు ప్రాజెక్టులోని స్ట్రెయిట్ కట్స్‌కోసం భూములు పోగొట్టుకొన్న రైతులకు కూడా వున్నారు. కావున పెద్దవారిపాలెం పాలెం ఎరియాను అడవి నుంచి విడగొట్టి పై రైతులకు పంచిపెట్టాలి. నేటి ఈ ప్రాంతపు సమస్యకు పరిష్కారమార్గం ఇంతకుమించి వేరు పంథాదు.

ఇదే విధంగా పెద్దదాసర్లు పశకం క్రింద, పేటవారిపాలెం స్ట్రెయిట్ కట్ కింద భూములు పోగొట్టుకొన్న రైతులకు ముత్తాయిపాలెం, నాదుమిల్లి, పుల్లరిపాలెం, మొంటు ఎర్రగడ్డి ప్రాంతాలను పంచిపెట్టాలి. ఈ ప్రాంతాలు సముద్రపు టొడ్డున వుండటం వల్ల అడవిగా నమోదుచేయడం జరిగిందే తప్ప అక్కడ అడవులులేవు. అంతా ఇసుక ప్రాంతం తుప్పి లున్నాయి. అప్పుడప్పుడు సర్వేమొక్కలు నాటివున్నాయి. హెచ్చుభాగం వట్రగా వుంది.

దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగాన్ని, అందువల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాలను అరికట్టడానికి ప్రభుత్వం వట్రగా వడి వుండిన అడవి ప్రాంతాలను వ్యవసాయానికి పనికివేయడం ఎంతైనా అవసరం.

ఈ మధ్యలో ఈ ప్రాంతాల ప్రజలు ఈ అడవి భూములకోసం సత్యాగ్రహం చేసి జైళ్ళకు వెళ్ళారు. కాని, ప్రభుత్వం పట్టీపట్టనిదుగా వ్యవహరించడం పల్లె ప్రజలకు కోపాన్ని కలిగిస్తున్నట్టుగా తున్నది.

కావున ఈ సమస్యను పరిష్కరించి ఇప్పటి ప్రజల ఆనందాన్ని తొలగించి, జీవన మార్గాన్ని చూపడం ప్రభుత్వ కర్తవ్యం.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం

మార్క్సిస్టులులేకుండా ఏర్పాటుకు తమపార్టీ కృషిచేయగలదని పి.ఎస్.పి. నాయకుని ప్రకటన

బెంగుళూరు, మే 22 —

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టులు లేకుండా బంగ్లా కాంగ్రెసు నాయకత్వాన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటుకు తమ పార్టీ కృషిచేయగలదని పి.ఎస్.పి. నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ నేడిక్కడ చెప్పారు.

ఆయన పత్రికావారితో మాట్లాడుతూ మార్క్సిస్టులు, నక్సలైట్లు వట్ల పి.ఎస్.పి. వైఖరిలో మార్పులేదని, ఈ రెండు పార్టీలను తాము పూర్తిగా వ్యతిరేకించవలసిన దని చెప్పారు.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన గల మంత్రివర్గంలో పి.ఎస్.పి. చేరికను గురించి కూడా పార్టీవర్గం పరిశీలించగలదని శ్రీ కామత్ చెప్పారు.

రేపు ఢిల్లీలో సమావేశం కానున్న పి.ఎస్.పి. అఖిలభారత కార్యవర్గం పశ్చిమ బెంగాల్, బీహార్, కేరళలో రాష్ట్రపతి పరిపాలనను గురించి చర్చించగలదని ఆయన చెప్పారు.

ఎస్.ఎస్.పి. నాయకులు శ్రీ ఎస్. ఎం. దాసి, శ్రీ రాజ్‌నారాయణ్, శ్రీ మధు లిమాయే మధ్య అభిప్రాయ భేదాలు వున్నవి. ఎస్.ఎస్.పి. విలీనీకరణ సాధ్యమని తాను భావించడం లేదని శ్రీ కామత్ చెప్పారు.

తిరుపతివిమానాశ్రయం

వచ్చే సంవత్సరంలో నిర్మాణం ప్రారంభం

మద్రాస్, మే 22 — తిరుపతిలో విమానాశ్రయం నిర్మాణం వచ్చే సంవత్సరం ప్రారంభం కావచ్చునని రాయిస్తున్నాడు.

ఇండియా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి 34 లక్షల రూపాయలను కేటాయించి తుంది.

రైల్వేల ఆర్థిక పనితీరు అభివృద్ధికి చర్యలు

కేంద్ర మంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లి, మే 22 — పొదుపు చర్యల ద్వారాను, దొంగతనాల నివారణ ద్వారాను రైల్వే ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి తాను కృషిచేయగలనని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ డి. ఎస్. నందా అన్నారు.

జాతీయ రైల్వే పనివారల్లో 28 న సమావేశానికి శ్రీ నందా నేడు ప్రారంభోత్సవంచేస్తూ, బొగ్గు, డీజిల్ ఆయిల్ వంటి వాటి వినియోగంలో పొదుపు పాటించడం చర్యలు గైకొన్నట్టు తెలిపాడు.

బొగ్గు కొనుగోలుకు రైల్వేలో సాధిన వందకోట్లు వ్యయపడుతున్నాయి.

దొంగతనాల నివారణకు సమర్థవంతమైన చర్యలు గైకొనడం జరుగుతుందనికూడా ఆయన తెలిపాడు.

కడచిన నాలుగు సంవత్సరాలలో రైల్వేల ఆర్థిక పనితీరులో లోటు వస్తున్నదని అన్నాడు.

రవాణా ప్రయోజకుల రేట్లు పెంచడానికి ప్రజలు సమ్మతించకుండేలని అన్నాడు.

పటమటలో 13 సీట్లకు 65 మంది పోటీ

పంచాయతీ ఎన్నికలలో నామినేషన్‌లు దాఖలు

విజయవాడ, మే 22 — వచ్చే పంచాయతీ ఎన్నికల సందర్భంలో నేడు ఏడు మంది 13 సీట్లకు 61 మంది నామినేషన్‌లు దాఖలు చేశారు.

నేడు నామినేషన్‌లు దాఖలు చేసిన వారిలో వాణిజ్య ప్రముఖులు, శ్రీ కె.వి. రమణమూర్తి, ప్రస్తుతం పంచాయతీ అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ చె. వాసుదేవరావు, శ్రీ నల్లూరి మధుసూదనరావు, శ్రీ పల్లూరి పిల్లానాయుడు ప్రభృతులున్నారు.

నలుగురు ఇక్కడ అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

తిరుమల తిరుపతి దేవస్థానం విమానాశ్రయ నిర్మాణ వ్యయంలో కొంతభాగం కింద 14 లక్షల రూపాయలను ఇవ్వడానికి అంగీకరించింది.

నమూన రైల్వేలోని రేణిగుంట స్టేషన్ సమీపాన విమానాశ్రయం నిర్మాణమౌతుంది.

గుంటూరులో కాస్మోస్ సెంటర్ వార్షికోత్సవం

గుంటూరు, మే 22 — స్థానిక కాస్మోస్ కల్చరల్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవం మొన్న ఇక్కడి భారతీయ వాణిజ్య మండలి కార్యాలయంలో జరిగింది. సభకు జిల్లాపోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు. తుమ్మపాటి కుటుంబరావు మాట్లాడుతూ "సంస్కృతి" అనే పదానికి గల విస్తృతమైన వాడుకలను వివరించారు. శ్రీమతి భాగ్యలక్ష్మి హనుమంతనాయుడు అటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

లోటస్ డాక్టర్ జి. వి. కృష్ణారావు స్వాగతం చెప్పగా, శ్రీ ఎస్. కె. సి తేజరావు కార్యదర్శి వివేక నివేదించారు. శ్రీ గుప్తా వందన సమర్పణ చేశారు.

రాష్ట్రపతి పదవికి ప్రత్యక్ష ఎన్నికలు

శ్రీమతి తారకేశ్వరిసిన్హా సూచన

పూనా, మే 22 — ఇండియాలో ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వం ఏర్పాటును ప్రతిపక్ష కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి తారకేశ్వరిసిన్హా తన సమర్థనను వ్యక్తం చేశారు.

ఆమె నిన్న నాయుంద్రం ఇక్కడ ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ, ప్రెసిడెంట్ పద్ధతి ప్రభుత్వంలో ప్రధాని సంహారం మంత్రివర్గాలను ప్రెసిడెంట్ నిర్ణయించాలని అన్నారు.

లోకసభను రద్దుచేసి, మధ్యంతర ఎన్నికలు జరుపవలసినదిగా రాష్ట్రపతికి సలహాయిచ్చే హక్కు ప్రస్తుత ప్రధానికి లేదని శ్రీమతి సిన్హా పేర్కొంటూ,

ప్రెసిడెంట్ పదవికి ఇప్పటికంటే ఎలాగంగాక కనుక ఎన్నికలు జరగాలని ఆమె సూచించారు.

జనవాక్యం

సెకండరీ పాఠశాలలో హిందీ పండితుల పోస్టులు

కేంద్ర ప్రభుత్వంవారు హిందీ భాషను అభివృద్ధి పరచవలెనని అభిప్రాయంతో హిందీ బోధించే అధ్యాపకులకు అవసరపు వేతనాలు ఇవ్వవలెనని నిర్ణయించి 1966లో ఆంధ్రప్రదేశ్‌లోవున్న నాన్ గవర్నమెంటుఉన్నత పాఠశాలకు 1,638 మొదటిగ్రేడు హిందీ పండితుల పోస్టులు, 649 రెండవ గ్రేడు పోస్టులను మంజూరుకి వారికి అయ్యే ఖర్చు పూర్తిగా విరిస్తూ దేశానికి 20 లక్షలవేరకు అంగీకరించి తగిన తర్జుమాలను రాష్ట్రప్రభుత్వం వారికి ఎంపాయి.

దానిమేరకు జిల్లా పరిషత్తు మునిసిపాలిటీ, ఎయిడెడ్ పాఠశాలకు జిల్లాలవారీగాఅమలుచేయడం జరిగినది. అలా మంజూరు చేసిన పోస్టులు అన్నిటికీ అన్నిపాఠశాలలు వినతి కలుగలేదు. 1966 నుంచి ఇంతవరకు 21 జిల్లాలలో అనేక సెకండరీ పాఠశాలలను నూతనంగాఏర్పాటు చేయడం జరిగినది. కాని దానికి తగినట్టుగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిపాఠశాలలకు మొదటి గ్రేడ్ హిందీ పండితుల పోస్టులు కావలసింది కేంద్రానికి ప్రతిపాదనపు పోస్టులు మంజూరు చేయించుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి వున్నది. అలా జరుగలేదు.

అందువల్ల ఇప్పటివరకు అదనపు పోస్టులు మంజూరు కానందువల్ల మొదటి గ్రేడ్‌కు దొరికి రెండవగ్రేడ్‌లోనే అనేక మంది హిందీ పండితులు పనిచేస్తున్నారు.

కేంద్రానికి ప్రాన్సు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అయ

"దేశాన్ని కాపాడగలది కొత్త కాంగ్రెసు మాత్రమే"

మితవాద, అతివాద శక్తులను గురించి హెచ్చరిస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 21—

ఇటు మితవాద శక్తులనుంచి, అటు తీవ్రవాద శక్తుల నుంచి దేశాన్ని రక్షించగలిగినది ఒక్క అధికార కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనని పార్టీ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు చెప్పారు.

ఎ ఐ సి సి. సభ్యులకు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులకు ఒక సర్క్యులర్ పంపుతూ శ్రీ జగజీవన్‌రామ్ ఈ విషయం చెప్పారు.

అధికార కాంగ్రెస్ వాళ్ళు ఒక్కటే ప్రజాస్వామ్యానికి, అస్తవ్యస్థస్థితికి మధ్య చెదరకుండా నిలబడగలిగిందన్నారు

అయితే ఇటీవల రాజ్యసభ, రాష్ట్రశాసన మండలులకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీ ఎం.ఎల్.ఏ. లు క్రాస్ ఓటింగ్‌కు దిగినందుకు అయిన ఆందోళన వెలిబుచ్చారు.

"ఏ సంస్థ కూడా, తన కార్యకర్తలు, సభ్యుల విధేయత లేకుండా సమర్థంగా పని చేయలేదు"ని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు

బిహార్ మంత్రివర్గంలో ప్రజా సోషలిస్టు కమ్యూనిస్టుపార్టీలతో అధికార కాంగ్రెస్ పొత్తు అనేది ముఖ్యమైన రాజకీయ విజయమని అయన అన్నారు,

అలాగే ఉత్తర ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్‌కు, భారతీయ క్రాంతిదళ్‌కు మధ్య ఐక్యసంఘటన అనేది పాట్టా సాధించిన అనేక ముఖ్య రాజకీయ విజయాలలో ఒకటని అయన చెప్పారు.

అధికార కాంగ్రెస్ రాజ్యాంగంలోని అస్తి హక్కును లాగివేయ జూస్తున్నదన్న ప్రతిపక్ష కాంగ్రెస్. స్వతంత్ర వార్తల ప్రచారం నీవమైనదని అయన ఆరోపించారు.

అధికార పక్షం కాంగ్రెస్ అస్తిహక్కుకు వ్యతిరేకి కాదని, అసమిమితమైన ఆస్తిపై హక్కును మాత్రమే వ్యతిరేకి అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు. తీవ్ర అసమానతలను తొలగించవలసి ఉన్నదని అయనన్నారు.

ఢిల్లీ సమావేశం వాయిదా

ముఖ్యమంత్రులతో 23న ప్రధాని ఇష్టాగోష్ఠి చర్చలు

న్యూఢిల్లీ, మే 21— మత పరిస్థితి గురించి చర్చించే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మే 29వ తేదీన ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశాన్ని వాయిదా వేశారు. కొందరు ముఖ్యమంత్రులు ఆరోజు ఢిల్లీకి రావడానికి తమకు కుదరదని ప్రకటించడంతో ఈ చర్య గైకొన్నారు.

ప్రధాని ఈ విషయంపై ఇప్పుడు మే 23వ తేదీన ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతారు.

ఈ చర్చలలో గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, కాశ్మీర్, హరియానా రాజస్థాన్, మహారాష్ట్రల ముఖ్యమంత్రులు పాల్గొంటారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఇప్పటికే ఢిల్లీ వచ్చారు. ఆయన మహారాష్ట్రలోని పరిస్థితి గురించి ప్రధానికి వివరించారు.

శ్రీ సాదిక్ కూడా ఢిల్లీలోనే వున్నారు. శ్రీ హితేంద్రదేశాయి నేటిరాత్రికి ఇక్కడికి వస్తారు.

శ్రీ వి. పి. నాయక్ ప్రధానితో జరిపిన చర్చలలో సరిహద్దు సమస్యకూడా ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది.

"శ్రీ కరుణానిధి హాజరు కారు"

అయితే 23 వ తేదీ చర్చలకై తమిళ నాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి హాజరు కావడంలేదు.

ఇటీవల కంటికి ఆపరేషన్ జరిగిన తరువాత ముఖ్యమంత్రి ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నారు.

తమిళనాడులో మత కలహాలు లేవని. అందువల్ల తమ రాష్ట్రం పాల్గొనవలసిన ప్రత్యేక అవసరం లేదని అయన వత్రికా విలేకరులతో అన్నారు.

రైలుతో ట్రక్కు ఢీ కొనగా నలుగురి దుర్మరణం

మధ్య రైల్వేలో సంఘటన

బొంబాయి, మే 22— మధ్య రైల్వేలోని ఆగ్రా. గ్వాలియర్ మార్గంలో ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద బొంబాయి వస్తున్న పంజాబ్ మెయిల్‌ను ఒక ట్రక్కు ఢీకొనగా నలుగురు మరణించినట్టు తెలుస్తున్నది. మరి ముగ్గురు గాయాలకు గురి అయారు.

రైలులో వున్న ఒక వ్యక్తి, గేట్‌మన్ కూడా గాయపడినట్లు తెలుస్తున్నది.

ఉన్నతాధికారులు ప్రమాద స్థలానికి చేరుతున్నారు.

భారత ప్రణాళికా విధానం

రాష్ట్రపతి సూచన

ఢిల్లీ మే 22— భారత ప్రణాళికా విధానం ప్రస్తుతం మాదిరిగా పై స్థాయి నుంచి గాక. క్రిందిస్థాయి నుంచి ప్రారంభం కాకపోయినట్లయితే, భవిష్యత్తులో అది జయప్రదం కాకూడదని రాష్ట్రపతి శ్రీ గిరి నెడిక్కడి అన్నారు.

ఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్ నేడు "అన్నా నేడియం" వద్ద రాష్ట్రపతి గౌరవార్థం ఇచ్చిన పౌర సన్మానం సందర్భంగా మాట్లాడుతూ శ్రీ గిరి ఈ విషయం చెప్పారు.

భారత దేశ ప్రణాళికా ఎన్నడూ ప్రజలు అడించిన మేరకు ఫలితాలను అందించలేక పోయినదని అయన అన్నారు.

దక్షిణాఫ్రికా క్రికెట్టు జట్టు బ్రిటన్ పర్యటన

లండన్, మే 21— వచ్చే నెలలో జనరల్ ఎన్నికల ప్రచార సంరంభం సందర్భంగా దౌర్జన్య సంఘటనలు జరగకుండా వుండడానికి వీలుగా శ్వేతజాతి దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు పర్యటనను రద్దు చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం క్రికెట్ కౌన్సిల్‌ను లేఖ రాసింది.

నక్సలైట్స్ చర్యలు, మతకలహాల వల్ల దేశానికి తక్షణ ప్రమాదం

— శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

తిరుపతి, మే 21—

దేశంలో ప్రబలుతున్న మతకలహాలు, నక్సలైట్స్ తిరుగుబాటు చర్యలు మూలంగా దేశానికి తక్షణ ప్రమాదం ఏర్పడుతున్నదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి హెచ్చరించారు.

ఈ సంఘటనలవల్ల ప్రజాస్వామ్యంపట్ల ప్రజలు విశ్వాసం సన్నగిలుతున్నదని అయన అన్నారు

ఇక్కడి రాజకీయ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలోని ప్రజాస్వామ్య వ్యాలన్నీ సమైక్యం కావలసిన తరుణం ఆసన్నమైనదని అయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొని ప్రజాస్వామ్య సంరక్షణకు రాజ్యాంగంలో చేయవలసిన మార్పులను గురించి ప్రజాస్వామ్య వాదులు నిర్ణయించాలి అని అయన పేర్కొన్నారు

"ఇది జరగనిచాడు మన కళ్ళముందే దేశం ఎతనమై తీరుతుంది" అని అయన హెచ్చరించారు.

ఢిల్లీలో నక్సలైట్ విద్యార్థి అరెస్టు

న్యూఢిల్లీ, మే 21— నేరం చేయడానికి కుట్ర చేసినట్టు, కోల్కతాలో పాల్గొన్నట్టు వచ్చిన ఆరోపణపై కలకత్తాకు చెందిన ఒక విద్యార్థిని పోలీసులు నెడిక్కడి అరెస్టు చేశారు.

ఈ విద్యార్థి నక్సలైట్ అని అంటున్నారు.

కలకత్తా పోలీసుల కన్నుపై పేరకు ఢిల్లీ పోలీసులు ఈ అరెస్టు చేశారు.

ఇతనిని రెండు మూడు రోజులలో కలకత్తా పంపుతారట.

మునిసిపల్ ఆఫీసుపై నక్సలైట్ల దాడి

మిడ్నాపూర్ జిల్లాలో

కలకత్తా, మే 21— మిడ్నాపూర్ జిల్లాలోని ఖరగపూర్ పట్టణం మునిసిపల్ ఆఫీసుపై నేటి ఉదయం 12 మంది నక్సలైట్లు దాడిచేసి. అందులోని ఫర్నిచర్‌ను, టైపు రైటర్స్‌ను, తదితర సామగ్రిని ధ్వంసం చేశారు.

ఆఫీసు రికార్డులను తగులబెట్టడానికి ప్రయత్నించినట్టు పోలీసు అధికారులు ప్రకటించారు.

ఈ సందర్భంగా పోలీసులు తరువాత ఆరుగురు నక్సలైట్లను అరెస్టుచేశారు.

నక్సలైట్ల ఆగడం

అస్సాంలో కొందరికి బెదిరింపు లేఖలు

షిల్లాంగ్, మే 21— అస్సాంలోని కచార్ ఉత్తరకంటి అందరికీ ఇండియతీ అధ్యక్షుడైన శ్రీ జామినీ మోహన్ దాస్‌కు నక్సలైట్లు ఒక లేఖ వ్రాస్తూ, డబ్బులు లేని నిరుపేదలకు పంచాయతీ భూములు పంచకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని బెదిరించారు.

అలాగే "అస్సాం ట్రిబ్యూన్" పత్రిక సంపాదకుడికి, ఇండిపెండెంట్ ఎం. ఎల్. ఎ శ్రీ రతీంద్రనాథ్ సేకియ కూడా ఉత్తరాలు వ్రాస్తూ, తమను గురించి "అతగా హెచ్చరిక జాగ్రత్త" అని నక్సలైట్లు బెదిరించారు.

తమ "ఆదేశాల"ను వాటించకపోతే "తీవ్ర పరిణామాలు"ను ఎదుర్కొవలసి వుంటుందని బెదిరించారు.

అగర్తలా స్కూలుపై నక్సలైట్ దుండగుల దాడి

పరీక్షలకు ఆటంకం

కలకత్తా, మే 21— పక్కను బెంగాల్ లోని అగర్తలావద్దవున్న "నేతాజీ సుభాష్ విద్యా నికేతన్" పైన నక్సలైట్లు నిన్న దాడి చేశారని, ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

తరగతి గదులలో వున్న స్కూలు భవనం గేటును ఎక్కి పరీక్షలు జరుగుతున్న హాలు వద్దకు దూసుకు వచ్చారట. ఫైర్ మ్యాన్ మేడో. రెడ్ అల్యూట్" "నక్సలైట్ ఉద్యమం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు కూడా ఇచ్చారట.

దాంతో ప్రేక్షకులు వచ్చిన పోలీసులు మాటున వారు వారిపోయారు.

"పట్నాయక్ వర్గం ఉత్కళ కాంగ్రెస్ పేరు వాడరాదు"

కేంద్ర గనులశాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు ప్రకటన

భువనేశ్వర్, మే 21— అధికార కాంగ్రెస్‌నుంచి వేరుపడిన వారికి ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ అన్న పేరును వినియోగించరాని, ఆ పేరును వినియోగించడానికి శ్రీ పట్నాయక్‌కు చైతన్యంగా గాని, న్యాయరీత్యాగాని హక్కు లేదని కేంద్ర గనులు లోహాల శాఖ మంత్రి శ్రీ అల్. జగన్నాథరావు అన్నారు.

నవీకరించిన పట్నాయక్ శ్రీ జగన్నాథరావు శ్రీ పట్నాయక్ ఉత్కళ కాంగ్రెస్ పేరును వినియోగిస్తే అది ప్రజలను మోసం చేయడమే కాగలదని అన్నారు

శ్రీ బిజూపట్నాయక్ నాయకత్వాన ఉత్కళ్ కాంగ్రెస్ ఇటీవల అధికార కాంగ్రెస్ నుంచి వేరుపోయింది.

శ్రీ పట్నాయక్ తరిగి అధికార కాంగ్రెస్‌లో చేరే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా అది శ్రీ పట్నాయక్ పై ఖరీదైన ఆధారపడి వుంటుందని అయిన పేర్కొన్నారు.

యు. పి. అసెంబ్లీ సభ్యుల ఆందోళన

లక్నో, మే 21— రాష్ట్రంలో పెచ్చు పెరుగుతున్న నక్సలైట్స్ కార్యకలాపాలపట్ల ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలోని ఎలుపు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

ఎరిపాలనలోని అసితే ఇట్టి కార్యకలాపాలకు కారణమని వారు ఆరోపించారు.

సాధారణ పరిపాలన, పోలీస్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఈ ప్రస్తావన వచ్చింది.

రైళ్ళ రాకపోకలకు తీవ్ర అంతరాయం

దక్షిణ మధ్య రైల్వేలో సమ్మె చేస్తున్న కూలీలచే ప్రయాణీకుల బండ్ల నిలిపివేత

రైళ్లు భద్రంగా నడపడానికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారుల ప్రకటన

హైదరాబాద్, మే 21—

దక్షిణ మధ్య రైల్వే ఇంజనీరింగ్ శాఖ అధ్వర్యాన పనిచేసే రోజు కూలీ కార్మికులు అంతరాయం కల్పించిన కారణంగా విజయవాడ-విశ్రగుంట సెక్షన్‌లో ప్రయాణీకుల రైళ్ళ రాకపోకలలో జాప్యం జరిగింది.

ఈ కూలీలు గత కొన్ని రోజులుగా పనికి హాజరుకావడం లేదని. తమ వేతనాల హెచ్చింపు కొరకు వారు ఈ చర్యకు దిగారని రైల్వే ప్రకటన వల్ల తెలుస్తున్నది.

ఈ కూలీలు మే 21 వ తేదిని రైళ్ళను అరికేయడం ద్వారా అంతరాయం కలిగించడం ప్రారంభించారని. ప్రత్యేకంగా ఆ రోజు చిరగంటం. ఉప్పుగుండూరు స్టేషన్ల మధ్య ఢిల్లీ, మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌లు గంటన్నర సేపు నిలిపివేశారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

రైల్వే అధికారులు తగిన చర్యలు గైకొని ఈ సమస్యలో మామూలు పరిస్థితులు పునరుద్ధరించగా వారు తేరు-రాజమండ్రి సెక్షన్‌లోని కొందరు కూలీలు ఇదువంటి చర్యకే పూనుకొన్నారని ఈ ప్రకటనలో తెలిపారు.

ఈ సెక్షన్‌లో 41 హైదరాబాద్-పూరీ ఎక్స్‌ప్రెస్‌లు, 43 మద్రాసు-కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లు నడిచే సమయాలలోనే అరికేశారు.

కూలీలు మూడు రోజుల క్రితం మద్రాసు మెయిల్‌పై రాళ్ళు విసిరినందువల్ల దైర్యవరం గాయాలు తగిలినవి. ఈ రైలును గంటన్నర పాటు నిలిపివేశారు.

రైళ్ళను భద్రంగా నడపడానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా రైల్వే పోలీసులను అన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేశారు.

భారత దేశంలో బ్రిటన్ పెట్టుబడులు

655 కోట్ల వరకు వున్నట్టు బ్రిటిష్ దౌత్యోద్యోగి వెల్లడి

మదురై, మే 21— భారతదేశంలో బ్రిటన్ పెట్టుబడులు 655 కోట్ల రూపాయలని, ఇవి మొత్తం విదేశీ పెట్టుబడులలో 16.7 శాతం అని మద్రాసులో బ్రిటిష్ హైకమిషన్ ప్రథమ కార్యదర్శి శ్రీ వాన్లీ అన్నారు.

ఇదొక భారతదేశంలో బ్రిటన్ సహకారంతో నడచే సంస్థలు చాలా వున్నాయని అయన అన్నారు.

"భారతదేశం అభివృద్ధిపట్ల మా ఆసక్తిలో మా స్వప్రయోజనం కొంత ఉన్నదే" అని అయిన అన్నారు.

[illegible]

"శ్రీ తిమ్మారెడ్డి వెంటనే రాజీనామా ఇవ్వాలి"

శ్రీ జి. సి. కొండయ్య, శ్రీమతి ఈశ్వరీబాయ్‌ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 21—

వస్త్రాలపై అదనపు ఎక్సయిజ్ సుంకంతోపాటు అమ్మకం పన్ను కూడా విధించాలన్న ప్రతిపాదనపట్ల నిరసన సూచకంగా జంట నగరాలలో వస్త్రాల దుకాణాలవారు నేడు సంపూర్ణ హర్తాళ్ జరిపారు.

ఈ హర్తాళ్ విజయవంతమైనదని అఖిల భారత వస్త్ర వ్యాపారుల సంఘాల సమాఖ్య అభివర్ణించింది

సికింద్రాబాద్‌లోని పడేల్ మార్కెట్టు వద్ద, హైదరాబాద్‌లోని పత్తర్‌ఘట్టి వస్త్రాల దుకాణాలు మొత్తం మూసివేయడంతో అక్కడి వ్యాపారం స్తంభించింది.

నేటి ఉదయం హైదరాబాద్ రిటైల్ వస్త్రాల దుకాణాదారుల సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో మొత్తంగా తలపెట్టిన అమ్మకం ఎన్ని పట్ల పరిణామ తెలుపుతూ తీర్మానం చేశారు.

సభకు సంఘం అధ్యక్షులు శ్రీ ఎయం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఇండియన్ సైనికుల వ్యవహారాల చట్టం సవరణ బిల్లు

రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, మే 22—ఇండియన్ సైనికుల (లాయర్లు) చట్టం సవరణ బిల్లును లోకసభ చేసిన సవరణలను నేడు రాజ్యసభ ఆమోదించింది.

రక్షణ మంత్రి సరాన్ స్వర్ణసింగ్ సైనికులు అన్ని రక్షణలను తప్పించగలమని, భయాలు నుంచి వారి బయటి సభ్యులను తొలగించడాన్ని కూడా వివరించగలమని శ్రీ టాపిడిగుంట్లు హామీ నిచ్చారు.

ఈ బిల్లు ప్రకారం "కోర్టు" అన్న పదాన్ని మరికొన్ని సంస్థలను సవరించడానికి వీలు కలుగుతుంది.

చిల్లరగా బియ్యం అమ్మకునేవానికి రెండులక్షల బహుమతి

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి లాటరీలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 22 — విశాఖపట్నం జిల్లాలో దెందలూరు గ్రామంలో చిల్లరగా బియ్యం అమ్ముతూ జీవనం గంగారాం అనే వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి లాటరీలో ప్రథమ బహుమతి రెండు లక్షల రూపాయలు లభించింది.

ఈ బహుమతిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ గంగారాంకు బహూకరించారు.

మొదటి బహుమతి టికెట్లు నిమ్మగడ్డ శ్రీమతి బి. రంగనాయకమ్మకు ముఖ్యమంత్రి 21 వెల రూపాయలు బహుమతి ఇచ్చారు.

విశిష్టమైన కూడా ఒకరు అయిన వెలు. మరొకరు వేయి రూపాయలు మానసిక వ్యాధికి గురి అయిన వారికి ఇచ్చారు.

హైదరాబాద్, మే 21— బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ కోర్సుల పరీక్షలకు జూన్ ఒకటి నుంచి 15 వ తేదీకి వాయిదా పడ్డాయని ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది.

యూనివర్సిటీ మరొక ప్రకటన చేస్తూ బి. ఎ., బి. ఎస్సి. బి. కామ్ (కొత్తస్కీము) సైన్స్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ముందు. రెండవ, మూడవ సంవత్సరాలలోనే ఏకకాలంలో పరీక్షకు కూర్చొనవచ్చునని పేర్కొన్నారు.

తమిళనాడు విద్యుచ్ఛక్తి సరఫరా

అత్యవసర సర్వీస్‌గా కేంద్రం ప్రకటన

మద్రాసు, మే 22— విద్యుత్ సరఫరా, ఉత్పత్తి విభాగాలకు సంబంధించిన తమిళనాడులోని అన్ని సర్వీసులను 1968 అత్యవసర సర్వీసుల చట్టం క్రింద అత్యవసర సర్వీసుగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

దేశానికి తీవ్రమైన ఇబ్బందులు కలిగించే సమ్మెలను నివారిస్తూ కేంద్రం మరొక ఉత్తర్వు జారీ చేసింది.

విశాఖ వద్ద రాడార్ కేంద్రానికి నేడే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మే 22 — ఆంధ్రతీర ప్రాంతంలో తుఫాను హెచ్చరికలు చేసే రాడార్ కేంద్రానికి విశాఖపట్టణంలోని దాల్ఫిన్స్ నోస్ కొండ మీద కేంద్ర ఉపమంత్రి శ్రీమతి సరోజినిమహిషి శంకుస్థాపనం చేస్తారు.

తుఫాను హెచ్చరికకోసం వచ్చే వాలు గేళ్ళు కాలంలో సెలవుల్సున్న ఎనిమిది రాడార్ కేంద్రాలలో ఇది ఒకటి.

ప్రధాని బస ముందు హరియానా రైతుల ప్రదర్శన

న్యూఢిల్లీ, మే 22 — ఈనెల 17వ తేదీన తమపై హరియానా పోలీసులు "దారుణమైన అకృత్యాలకు" తలపడ్డారని, అపరాధులపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ హరియానాకు చెందిన 22 మంది రైతులు నేడు ప్రధాని బస ముందు ప్రదర్శన జరిపారు.

వీరిలో పదిహేను మంది స్త్రీలు పోలీసుల అకృత్యాలను గురైన మహిళా ప్రదర్శనలో తమ చేతులలో పట్టారు ఈ ప్రదర్శనలో వాళ్ళన్నారు.

వీరంతా ఒక మెమొరాండాన్ని ప్రధానికి సమర్పించారు. ఈ విషయమై హరియానా ముఖ్యమంత్రితో మాట్లాడుతానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హామీ యిచ్చారు.

బిహార్‌లో విద్యార్థి అరెస్టు

జ్యోతిబసు హత్యాప్రయత్నంతో సంబంధం వున్నట్టు ఆరోపణ

పాట్నా, మే 21—గత మార్చి 31 వ తేదిన పార్టీ పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు హత్యా ప్రయత్నం సందర్భంగా పోలీసులు కన్నుగప్పి పారిపోయిన తల్లా పరాయిపూర్ గ్రామంలోని ఒక విద్యార్థిని అరెస్టు చేశారు.

రేపూర్ జమీందారీ అనే ఈ విద్యార్థి కోసం పోలీసులు పలు రోజుల నుంచి గాలిస్తున్నారు

ఇంకా అరెస్టులో శ్రీ జ్యోతిబసు హత్యా ప్రయత్నం కేసులో ఇప్పటికి ఆరుగురు అరెస్టు అయ్యారు.

జంట నగరాలలో వస్త్రాల దుకాణదారుల హర్తాళ్

కొత్తగా అమ్మకం పన్ను విధింపుకు నిరసన సూచకంగా నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 22— ఎనుపు రూపాయి కుంభకోణంపై విచారణ పూర్తిచేసి పదవి కాకరాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి తక్షణం రాజీనామా యివ్వాలని ఆంధ్ర ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సి. కొండయ్య కోరారు.

ఆదే విధంగా రేపటికన్ పాట్ నాయకులు [illegible] ఎనుపుల కుంభకోణం గురించిన విచారణను కేవలం నేర పరిశోధక శాఖకు అప్పగించడంపట్ల హర్షం వెలిబుచ్చుతూ దర్యాప్తు పూర్తయినంతనే శ్రీ తిమ్మారెడ్డి వెంటనే రాజీనామా యివ్వాలని కోరారు.

గత మంగళవారంనాడు తమ్మటలో జరిగిన సమావేశాలలో ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గం. ఈ సమస్యపై కేంద్ర నేరపరిశోధక శాఖ విచారణ జరపాలని కోరిన విషయం [illegible] వారు తెలిపారు.

వి. ఎ.; ఎమ్. ఎస్. డిగ్రీ కోర్సు సిలబస్

ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ ఆమోదం

విజయవాడ, మే 22 — వి. ఎ.; ఎం. ఎస్. డిగ్రీ కోర్సుకు సిలబస్‌ను ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ నిన్న 11 వ తేదీన సమావేశంలో ఆంగీకరించింది.

విజయవాడలోని డాక్టర్ నోరి రామయ్య ప్రభుత్వ ఆయుర్వేదిక్ కాలేజీకు ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధ సంస్థగా మారాలని ఆంగీకరించింది.

కాలేజీ తరగతి తెలుగు అనువాద డిగ్రీ కోర్సులో అడ్మిషన్స్ తీసుకుంటారు.

కంబోడియా నుంచి సేనల ఉపసంహరణ

జూన్ 30 వ తేదీకి సాధ్యపడబోదని దక్షిణ వియత్నాం వైస్-ప్రెసిడెంట్ స్పష్టీకరణ

సైగాన్, మే 22 — జూన్ 30 వ తేదీ నాటికి కంబోడియా నుంచి సైగాన్ సేనల ఉపసంహరణ జరగగలదని ఆశించడం తగదని దక్షిణ వియత్నాం ఉపాధ్యక్షుడు కావోకీ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రెస్ నరోదమ్ సిహనౌక్ ప్రభుత్వాన్ని కూలద్రోసినప్పటినుంచి కంబోడియాలో గెరిల్లాలు స్థావరాలపై దాడిచేయడం ప్రారంభించాయని, దక్షిణ వియత్నాం భద్రతకు ఇది అవశ్యమని ఆయన అన్నారు.

నేవల్ డిఫెన్స్ కాలేజి సైనికోద్యోగులకు డిగ్రీల ప్రదానోత్సవం సభలో ప్రసంగిస్తూ కంబోడియాలోని అనుమతిల మంది వియత్నాం జాతీయుల భద్రతను హామీ లభించేవరకు వియత్నాం సేనలు అక్కడ వుండగలవని చెప్పాడు.

కంబోడియాలో దక్షిణ వియత్నాంసేనలు జోక్యం చేసుకోవడం ద్వారా వియత్నాం, కంబోడియా, లావోస్‌లలో కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన ఎర్పాటుకు అవకాశం కలిగినదని అన్నారు.

అట్టి సంఘటన ఏర్పడాలని కోరుకుంటుంది అమెరికన్ నాయకులు ఆశించారని శ్రీ కీ చెప్పాడు.

డామ్‌రోకర్ పట్టణం తిరిగి కంబోడియా సేనల స్వాధీనం

నామ్‌ఫెన్‌కు తూర్పున దిశగా మెకాంగ్ నదిపై గల డామ్‌రోకర్ పట్టణాన్ని కంబోడియా సేనలు తిరిగి స్వాధీనం చేసుకొన్నట్లు ఆస్ట్రేలియా రేడియో తెలియజేసింది.

పనికోజాల క్రితం ఈ పట్టణం నుంచి ప్రభుత్వ సేనలను కమ్యూనిస్టు సేనలు తరిమివేశాయి.

రచించిన వారంలో 217 మంది అమెరికన్‌ల మృతి

సైగాన్, మే 22 — ఇండో-చైనాలో కూచిన వారంలో జరిగిన పోరాటంలో 217 మంది అమెరికన్‌లు మరణించినట్లు సైనికాధికారి ప్రకటించారు కడచిన తొమ్మిది మాసాలలో వారంలో అమెరికన్ సైనికుల మరణాలు రెండు వందలకు మించలేదు ఇది ప్రథమం.

ఇందులో 77 మంది కంబోడియా పోరాటంలో మరణించినట్టు అధికారి వర్గాలవారు చెప్పారు.

శత్రువుకి వియత్నాం యుద్ధంలో అమెరికన్‌లు మొత్తం 42 118 మంది మరణించారని, 2 78.006 మంది గాయపడినారని అంచనా వేశారు ఇవే కాలంలో 6 39 888 మంది ఉత్తర వియత్నాం, వియత్నాంగ్ గెరిల్లాలు 1,06.843 మంది దక్షిణ వియత్నాం సైనికులు మరణించినట్లు పేర్కొన్నారు.

మలేసియా ప్రధానిలో కెనడా ప్రధాని చర్చలు

కౌలాలంపూర్, మే 22 — ఆగ్నేయాసియా పరిస్థితిని గురించి మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్‌కో కెనడా ప్రధాని ట్రూడో నిన్న చర్చించారు. వీరు వియత్నాం కంబోడియాల పరిస్థితిని గురించి ప్రధానంగా చర్చించారు.

కంబోడియాలో కమ్యూనిస్టు ప్రధాన కార్యాలయం

వాషింగ్టన్, మే 22 కంబోడియాలో కమ్యూనిస్టుల ప్రధాన కార్యాలయం అమెరికన్ సేనల ప్రవేశానికి అనుమతించిన 21 మైళ్ళ ప్రాంతంలో లేదని, దానికి అవల వున్నదని అమెరికా రక్షణశాఖ నిన్న ప్రకటించింది.

ఈ స్థానం అమెరికా విమానాల బాంబింగ్ పరిమితికికూడా అవల వున్నదని చెప్పడానికి ఎత్తిచూపుతూ నిరాకరించింది.

కంబోడియా భూభాగంపై సైగాన్ దురాక్రమణవాంఛ

మైక్‌మాన్స్ ఫీట్లు విమర్శ

వాషింగ్టన్, మే 22 — తమ పొరుగు దేశమైన కంబోడియాను కబళించాలన్న దురుద్దేశం దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి కలదని తాను విశ్వసిస్తున్నట్టు చెనెటి డెమొక్రాటిక్ సెనెటరు మైక్‌మాన్స్ ఫీల్డు నిన్న ఇక్కడ చెప్పారు.

జూన్ 30వ తేదీనాటికి అమెరికన్ సేనల ఉపసంహరణతోపాటు కంబోడియా నుంచి సైగాన్ సేనలుకూడా వైదొలగాలన్న మాంసను దక్షిణ వియత్నాం ప్రెసిడెంటు కావాకి అసహనం జేసినట్టు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఇండో-చైనాలో అమెరికా అణ్వస్త్రాన్ని ప్రయోగించగలదా ?

వాషింగ్టన్, మే 22 — వియత్నాం పోరాటం చాలాకాలం కొనసాగినపక్షంలో ప్రెసిడెంట్ నిక్సన్ అక్కడి అణ్వస్త్రం ప్రయోగించే అవకాశం లేకపోలేదని అమెరికా విధాన పరిశీలన సంస్థకో-చైర్మెన్ రిచర్డ్ బార్నెట్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఉ థాంట్‌తో ఇండోనేసియా ప్రతినిధి చర్చలు

న్యూయార్క్, మే 22— సమితిలోని ఇండోనేసియా ప్రతినిధి అబ్దుల్ గని నిన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌ను కలుసుకొని ఒక గంటపాటు ఇటీవలజరిగిన అనేకమంది రాజ్యాల సభ సంయుక్త ప్రకటన ప్రతినిధి అంతరాయం.

శాంతికి వియత్నాం యుద్ధంలో అమెరికన్‌లు మొత్తం 42 118 మంది మరణించారని, 2 78.006 మంది గాయపడినారని అంచనా వేశారు ఇవే కాలంలో 6 39 888 మంది ఉత్తరవియత్నాం, వియత్నాంగ్ గెరిల్లాలు 1,06.843 మంది దక్షిణవియత్నాం సైనికులు మరణించినట్టు పేర్కొన్నారు.

కంబోడియాకు థాయిలాండ్ సహాయం

త్వరలో పంపనున్నట్టు

ఉప ప్రధాని ప్రధాన్ ప్రకటన

బ్యాంకాక్, మే 22 — థాయిలాండ్‌కు కమ్యూనిస్టుల ప్రమాదం వున్న దృష్ట్యా సాధ్యమైనంత త్వరలో కంబోడియాకు థాయిలాండ్ అయుధ సహాయం చేయాలనుకున్నట్టు ప్రధాని, సైనిక సిబ్బంది ప్రధానాధికారి అయిన ప్రధాన్ చారు సభలో నిన్న ఇక్కడ చెప్పారు.

ఇది అయుధాలు, వైద్య సహాయం రూపంలో వుండగలదని అయన చెప్పారు.

సైనికులను, సలహాదారులను పంపవలసి వచ్చినా కంబోడియా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని తాము ఇప్పటికి పరిశీలిస్తున్నామని అయిన చెప్పారు.

కంబోడియాకు థాయిలాండ్ సైనికులను పంపగలదా? అని ప్రశ్నించగా అది "సైనిక రహస్యం" అని ప్రధాన్ బదులు చెప్పాడు

చావలివాడు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా చావలివాడు గ్రామ పంచాయతీకి కావలసిన ఈ దిగువ అంశములు సప్లయి చేయుటకు (అపిరుబేరు) గ్రూప్ టెండర్లు అప్లికేషన్ అహ్వానించుచున్నాము. కావలసిన వారు తమ అడ్రసులు పంపగలరు. టెండరు పత్రములు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

	సప్లయి చేయవలసిన సంఖ్య	దరావత్తు రూ
1. ఇనుప మడత కుర్చీలు (కుషన్ సీటు కలవి)	10	15/-
2. టేబుళ్ళు చేయించబడినవి (ఫ్రేములు కలవి) సీటు క్యాపు పేపరు వెయిట్ అల్లచేయబడును	2	10/-
3. ఇనుపతో చేయబడిన 4 × 2½ అడుగుల డ్రాయరు	1	10/-
4. ఇనుపతో చేయబడిన 4 × [illegible] రెండు సొరుగుల డ్రాయరు	1	10/-

(సర్పు ఎస్) అప్పినాయణరావు.
[illegible]

కంబోడియాలో అమెరికా గూఢచారి శాఖ కుట్ర

నరోదమ్ సిహనౌక్ ఆరోపణ

టోక్యో, మే 22 — కంబోడియాలో కొత్త ప్రభుత్వాన్ని అమెరికా గూఢచారిశాఖ ఏర్పాటుచేసినదని ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ నిన్న పీకింగ్‌లో ఒక సభలో మాట్లాడుతూ ఆరోపించాడు.

చైనా కమ్యూనిస్టు పార్టీ చెయిర్మన్ మావోసేటుంగ్ కూడా హాజరైన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ. అమెరికన్‌ల దాడిలో ఈ విషయం స్పష్టమైనదని అయన అన్నాడు.

1963 లో అమెరికా సహాయాన్ని తాను తిరస్కరించినప్పటి నుంచి తనను పదవి భ్రష్టుడ్ని చేయడానికి అమెరికా యత్నిస్తున్నదని సిహనౌక్ ఆరోపించాడు.

తనను హత్యచేయడానికి అమెరికా గూఢచారి శాఖ పెక్కుసార్లు యత్నించినదని, అయితే ప్రజలు అప్రమత్తతవల్ల ఆ ప్రయత్నాలన్నీ విఫలమైనవని సిహనౌక్ చెప్పారు.

అమెరికా. కంబోడియాలమధ్య దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకొన్న ఫలితంగానే గత మార్చిలో తనను ఎదిగినుంచి తొలగించడానికి జరిగినదని ట్రు జయప్రదమైనదని అయన ఆరోపించాడు.

ఇండో-చైనాలో పర్యవేక్షక సంఘం సమావేశం

పరిశీలనలో కలదని కెనడా విదేశాంగ మంత్రి వెల్లడి

అటావా, మే 22 — ఇండో-చైనాలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం కొత్త సమావేశం ఏర్పాటుకు పెక్కు ప్రతిపాదనలు పరిశీలనలో కలవని కెనడా విదేశాంగ మంత్రి మిట్‌చెల్ షార్ప్ నిన్న పార్లమెంటులో చెప్పాడు.

ప్రతిపక్ష నాయకుడు రాబర్ట్ స్టాన్‌ఫీల్డ్ అడిగిన ప్రశ్నకు షార్ప్ సమాధానం చెబుతూ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పరిశీలించవలసిన అంశాలను వివరించి. ఆ ఉద్యోగులు ఇండో-చైనాలో ఎక్కడికైనా వెళ్ళడానికి అనుమతించిన పక్షంలో దాని కార్యకలాపాలను తిరిగి ప్రారంభించగలదని అన్నాడు.

ప్రస్తుత పరిస్థితులలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం కార్యకలాపాలను కొన్ని దేశాలు గిట్టక వ్యతిరేకిస్తున్నవని అయన అన్నాడు.

ఇరాక్ మంత్రి శ్రీ అజీజ్ షెరీఫ్ నాయకత్వాన ప్రపంచ శాంతిమండలి ప్రతినిధివర్గం మే 23వ తేదీన ఇండియా రానున్నది.

తూర్పు, పశ్చిమ జర్మనీల శిఖరాగ్ర సమావేశం

ఎట్టి ఒప్పందం లేకుండానే ముగింపు

తిరిగి మరొకసారి చర్చలు జరపడానికి ఉభయులు అంగీకరించినటు బాన్ మంత్రి ప్రకటన

కాసెల్, (పశ్చిమజర్మనీ) మే 22— అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా తూర్పు జర్మనీతో సంబంధాలు నెలకొల్పుకొనడంలో బాన్ "మరింత వాస్తవిక దృక్పథాన్ని" అవలంబిస్తే పశ్చిమ జర్మనీతో ప్రభుత్వాధినేతల స్థాయిలో చర్చలకు తాము సిద్ధంగా వున్నట్టు తూర్పు జర్మనీ ప్రధాని ఎర్ల్ స్టాప్ నిన్న రాత్రి చెప్పారు.

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్‌తో రెండవ సమావేశం ముగిసిన తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ తమ ప్రతిపాదనపై పశ్చిమ జర్మనీ అభిప్రాయం కోసం నిరీక్షిస్తామని స్టాఫ్ చెప్పాడు.

రెండవ సమావేశం ముగిసిన తర్వాత సంయుక్త ప్రకటన వెలువడలేదు. మూడవ సమావేశానికి తేదీ నిర్ణయం కాలేదు.

పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ మంత్రి కాన్రాడ్ ఆహ్లెర్స్ పత్రికలవారితో మాట్లాడుతూ రెండవ శిఖరాగ్ర సభ ఫలితం కాలేదని. అయితే ఇంకా ప్రధానమైన రాజకీయ సమస్యలపై ఒప్పందం కుదరవలసి వున్నదని అన్నారు.

విధేయాలను అధిగమించడానికి ఇంకా చాలా కృషి జరగవలసి వున్నదని అయన అన్నారు.

మరొక సమావేశం జరపడానికి రెండు దేశాలు అంగీకరించినట్టు అయన వెల్లడించారు.

కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన

దక్షిణ వియత్నాం వైస్ ప్రెసిడెంటు సూచన

న్యూఢిల్లీ మే 22 — దక్షిణ వియత్నాం, లావోస్, థాయిలాండ్, కంబోడియాలలో కమ్యూనిస్టు వ్యతిరేక ఫ్రంట్‌ను ఒక దానిని ఎర్పాటు చేయాలని దక్షిణ వియత్నాం వైస్ ప్రెసిడెంటు ఎయిర్ మార్షల్ కీ సూచించాడు.

ఇటువంటి ఫ్రంట్ స్థాపన జరిగితే కంబోడియా యుద్ధం అంతంకావడంగాని. ఉభయ వర్గాల మధ్య శాంతి సంప్రతింపులు ప్రారంభం కావడంగాని జరుగుతుందని అయన అన్నారు.

అధికార కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం

శ్రీ సంజీవయ్య సమర్థించలేదట

న్యూఢిల్లీ, మే 22 — అధికార కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యుల ఎన్నికలలో విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ జోక్యం కలుగజేసుకొన్నట్టు వచ్చిన వార్తలను శ్రీ సింగ్‌కు సన్నిహితులు నిన్న ఖండించారు.

ప్రధాన కార్యదర్శి పదవికి పోటీచేసి ఓడిపోయిన శ్రీ సంజీవయ్య సమర్థించినట్టు వార్తలు రావడం దృష్ట్యా నిన్న శ్రీ దినేష్‌సింగ్ సన్నిహితులు ఖండించవలసి వచ్చింది.

శ్రీ సంజీవయ్యపై యంగ్‌టర్క్స్‌కు చెందిన శ్రీ ఆర్. కె. సిన్హా గెలుపొందారు.

(1 వ పేజీ తరువాయి)

ఈ నివేదిక పీఠికలో శ్రీమతి ఇందిరాగాంధి ఎట్ల పూర్తి విశ్వాసం వెలిబుచ్చుతూ స్పష్టదిశలో ఆమె పార్టికి నాయకత్వం వహించగలరని చెప్పారు.

యువజన విభాగం

కాంగ్రెసు యువజన విభాగం అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రభుత్వానికి ప్రజలకు సహాయపడే స్వచ్ఛందసేవాదళంగా రూపొందాలని ఆ కమిటీ సూచించింది.

మహిళా విభాగం సరిగా పనిచేయక పోవడానికి కారణం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏడాది సభ్యత్వం చేర్పించక పోవడమని. అందువల్ల పార్టీలో మహిళలు ఎక్కువగా చేరడంలేదని ఆ నివేదికలో చెప్పారు.

ఐ. ఎన్. టి. యు. సి.

ఐ. ఎన్. టి. యు. సి. పునరుజ్జీవనానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఎ. ఐ. సి. సి. వెంటనే ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఆ నివేదికలో సూచించారు.

వ్యవసాయ కార్మికులు

వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలను కాపాడడానికి కొత్త కార్మిక సంఘాన్ని నెలకొల్పాలని. దాన్ని కిసాన్ మజదూర్ సభగా పిలవవచ్చునని ఆ నివేదికలో సూచించారు. దేశంలో రైతులను సమీకరించడానికి కిసాన్ సభ ఎర్పాటు చేయాలని కూడా శ్రీ సంజీవయ్య కమిటీ సూచించింది.

శిశు సంక్షేమ నిధి

శిశు సంక్షేమ నిధిని, సాంస్కృతిక, క్రీడా విభాగాలను కూడా కాంగ్రెసు పార్టీ ఎర్పాటు చేయాలని శ్రీ సంజీవయ్య కమిటీ సూచించింది.

మైనారిటీల సంఘం

మైనారిటీల, విశేషకబడిన తరగతుల సమస్యలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక నిఘాసంఘాన్ని ఏర్పాటుచేయాలని కూడా శ్రీ సంజీవయ్య కమిటీ సూచించింది.

పాఠకులకు మనవి

విజయవాడ, మే — 22

విజయవాడలో నేటి సాయంత్రం 4 20 గంటలకు విద్యుచ్ఛక్తి సరఫరా హఠాత్తుగా నిలిచిపోయినందున 23వ తేదీ "ఆంధ్రజ్యోతి" సంచికను పాఠకులకు సకాలంలో అందజేయలేక పోయినందుకు చింతిస్తున్నాము.

— మేనేజర్.
"ఆంధ్రజ్యోతి"

శాసనమండలికి ద్వైవార్షిక ఎన్నికలు

స్థానిక సంస్థల నియోజక వర్గాలలో జూన్ 23 న పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 22 — రాష్ట్ర శాసన మండలికి ఏడు జిల్లాలలో స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచి 12 స్థానాలకు జూన్ 23 వ తేదీన ఎన్నికలు జరుగుతాయని గవర్నరు తి అధికార రీత్యా ప్రకటించాడు.

నామినేషన్‌లు దాఖలు చేయడానికి గడువు మే 30 వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్‌ల ఉపసంహరణ జూన్ మూడవ తేదీ లోపుగా జరగాలి.

ఈ ద్వైవార్షిక ఎన్నికలలో కృష్ణా గుంటూరు, నెల్లూరు, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున, మెదక్, ఖమ్మం జిల్లాల నుంచి ఒక్కొక్కరిని ఎన్నుకొనవలసి వుంది.

అధికార కాంగ్రెసు ఎన్నికల సంఘం నిన్న సమావేశమై 12 స్థానాలలోను ఈ కింది పేర్కొన్న ఏడు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను నిర్ణయించింది.

కృష్ణా: శ్రీ పంటా కృష్ణమూర్తి (ప్రస్తుత సభ్యుడు). శ్రీ కంచాల సూర్యప్రకాశరావు; గుంటూరు: శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు, నెల్లూరు :శ్రీ జి. రామచంద్రాండి. మహబూబ్‌నగర్: రాజా రమాదేవిరెడ్డి. హైదరాబాద్: శ్రీ కె. ప్రభాకరరెడ్డి. మెదక్ : శ్రీ పి. నరసింహారెడ్డి

ఖమ్మం జిల్లాకు గుంటూరు, నెల్లూరు, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఒక్కొక్క అభ్యర్థిని ఇంకా నిర్ణయించవలసి వున్నది.

విజయవాడలో 'బీర్'కు గిరాకీ

రోజుకు నాలుగువేల సీసాలు అమ్ముడుపోతున్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 22— విజయవాడ పట్టణంలో అనుదినం 23 వేల రూపాయల విలువైన నాలుగు వేల "బీర్" సీసాలు అమ్ముడుపోతున్నాయి.

బీర్ సరఫరా క్రమంగా లేకపోవడం వల్ల కొన్ని టోకు బ్రాందీ దుకాణాల వద్ద రిటైల్ వ్యాపారస్తులు, మద్యపానీయాలకు అలవాటుపడినవారు క్యూలో నిలబడి సరకును సేకరిస్తున్న సందర్భాలు కూడా ఇక్కడ కలవు.

కృష్ణాజిల్లాను ప్రత్యేకంగా ఒక వేగన్ సరకు (పన్నెండు వేల సీసాలు) పంపవలసి కాలంలో అవసరమని. కాని, వారానికి ఒక వేగన్ సరకు మాత్రమే కంపెనీలు సరఫరా చేయడమే బీర్‌కు కొరత ఏర్పడిందని మద్యపానీయాలు సరఫరాచేసే ట్రేడ్ లిక్విడ్ సంస్థ యజమానులు తెలియచేశారు.

ఆంధ్రప్రాంతానికి చెందిన ఎన్నెండు జిల్లాలలో రోజుకు 72 వేల బీర్ సీసాలు అమ్ముడుపోతున్నాయి.

అవసరాలకు అనుగుణంగా సరకు సరఫరా కాకపోవడంవల్ల 3-25 రూపాయలకు అమ్మే బీర్‌బాటిల్ ఇప్పుడు ఎడు రూపాయలకు బహు కష్టమ్మీద లభ్యమవుతోంది. ఈ సరకునే గ్రామీణ ప్రాంతాలలో రెండ్రూపాయలకు విక్రయిస్తున్నట్టు తెలిసింది.

దేశవ్యాప్తంగా చేసంగిలో బీర్‌కు గిరాకీ పెరగడంవల్ల సరఫరా కుంటుపడిందని అన్నారు. పరిశ్రమలలో నవంబర్ లగాయితు మార్చి వరకు ఉత్తర భారతంలో బీర్ వాడకం అంత వుండదని. అ సమయంలో మన ప్రాంతాలకు పూర్తిగా సరకును సరఫరా చేస్తారని అన్నారు.

ఉష్ణోగ్రత పెరిగినకొలది కోల్డు బీర్‌కు గిరాకీ పెరుగుతుందని. చేసంగిలో వల్లపిచర్ ప్రాంతం సంప్రదాయంగా మారిందని దాన్ని నేలించడానికి ఎవ్వరు వెనుకాడడం లేదని అన్నారు.

రు 3-25 లకు అమ్మే ఎరి ఓడి సీసాకు 80 పైసలు ఎక్సయిజ్ డ్యూటీ. 20 పైసలు అమ్మకంపన్ను. 20 పైసలు ఎమ్పోర్టు డ్యూటీ. 50 పైసలు సీసా ఖరీదు. 15 పైసలు రవాణా ఖర్చులకు వ్యయమగునని. 1-85 పైసలు బీరు ఉత్పత్తిదారులకు నికరలాభం మిగులుతుందని మోహన్ మెకీన్స్ కంపెనీ తరఫున ట్రేడ్ లింక్స్‌వారు తెలియచేశారు.

బస్సుకు గిరాకి

పట్టణంలో బస్ ప్యాకరీలు ఇంతకు పూర్వం రిక్షా ఎది పైసలకు బస్సును విక్రయించేవారు.

మద్యపానీయాన్ని రద్దుపరచిన అనంతరం బస్సుకు కూడా గిరాకీ పెరిగింది. ఎండ తీవ్రత పెరుగుతోంటాలు బస్ ధర కూడా పెరుగుతూ వచ్చింది-ప్రస్తుతం కిలో ఒకటికి 35 పైసలకు విక్రయిస్తున్నారు. అయినా అడిగినంత సరకు లభ్యం కావడంలేదు.

బస్‌తోపాటు రిక్షాలేడ్లు, బాటిల్ కూల్ డ్రింకు కూడా గిరాకి పెరిగింది.

ఆంధ్రప్రాంతంలో 350 మందిలైసెన్సు డీలర్లను ఏర్పరచారు. వారందరు బీర్‌ను విలవచేసేందుకు రిక్షాలేడ్లను కొనవలసి వచ్చింది.

కోల్డ్ బీర్‌ను సేవిస్తే ఎండ ఉధృతాన్ని తట్టుకోగలమనే అభిప్రాయం ప్రజలలో వ్యాపించింది. అందువల్ల బీర్‌డిమాండును తట్టుకొనలేకపోతున్నామని వ్యాపారస్తులు అన్నారు.

రైలు వ్యాగన్ల ద్వారా బీర్ సక్రమంగా సరఫరా కాకపోవడంవల్ల ఉత్పత్తి కేంద్రాల నుంచి లారీలలోకి సరకును తీసుకొని రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ విధంగా సరఫరా అయితే బీర్ ధరను క్రమబద్ధం చేయడానికి అవకాశం కలుగవచ్చునని టోకు వ్యాపారస్తులు తెలియజేశారు.

కడప జిల్లాలో పెద్దు పంచాయతీలకు హైకోర్టు స్టే

కడప, మే 22 — జమ్మలమడుగులోని పెద్ద ఎసుపుల, వాసుదేవపురం, నెలటూరు, కడప జిల్లాలోని చెన్నూరు, లక్కిరెడ్డిపల్లి జిల్లాలోని గిరిపీడు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిలుపుదలచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెకేవన్ బెంచి ఉత్తరువు జారీ చేసినట్టు ఇక్కడికి అధికార రీత్యా అందిన సమాచారం తెల్పుతున్నది.

కడప జిల్లాలోని మరికొన్ని పంచాయతీల ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ హైకోర్టు ఉత్తరువు జారీ చేయవచ్చునని బహిర్గతమైనది. పెద్దు పంచాయతీలు స్థానిక వైచమ్యాల కారణంగా ఎన్నికల నిలుపుదలను కోరుతున్నాయి.

జిల్లాలో మొత్తం 648 గ్రామ పంచాయతీలు కలవు. అందులో ఏడి పంచాయతీలు హైకోర్టు స్టేను పొందారు. ఎనిమిది గ్రామ పంచాయతీలలో ప్రస్తుతం ఎన్నికలు జరగవు.

రేపల్లెకు ఇద్దరు మంత్రుల రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, మే 22 — ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రి రాజా సాగి సూర్యనారాయణ రాజు, సహకార శాఖ మంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు 19 వ తేదీన అమృతపురీ, దండి, కొత్తపాలెం గ్రామాలలోని రిజర్వు ఫారెస్టును సందర్శించారు.

ఈ రిజర్వు ఫారెస్టులో కొంతభాగం పేలరు ఇళ్ళ స్థలాలకు, సాగులకు వినియోగించడం విషయంలో మంత్రులు ఇక్కడికు వచ్చారు

అమృతపురీలో ఎంపాయతీ తరఫున ఏర్పరచిన సభలో సర్పంచ్ శ్రీ యల్లాప్రగడ రమణరావు స్వాగతం పలికి, మంత్రులకు స్వాగత పత్రాలను సమర్పించారు.

శ్రీయుతులు కొండూరి సీతారామయ్య, సనకా కోటయ్య ఎ. వి. ఎస్. ఆర్. అంజనేయులు తదితర పెద్దల సభలో ఉన్యాసించారు.

మంత్రులు సమాధానం చెబుతూ అక్కడి గల చిట్టడవులలో కొంత భాగం పేలరకు మంజూరు చేయడానికి గల అవకాశం చూడడానికి తాము వచ్చామని చెప్పారు.

కొత్తపాలెంలో కూడా పెమోరాండాలను సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రి రాజా సాగి సూర్యనారాయణరాజుకు రేపల్లె పురపాలక సంఘపువారు స్వాగత పత్రాన్ని సమర్పించి పౌర సన్మానం చేశారు.

పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టర్ పైనేని సీతారామయ్య స్వాగత పత్రాన్ని చదివారు.

మంత్రి తగురీతిన సమాధానం చెప్పారు.

విజయవాడలో సమగ్ర ప్రతిష్ట

శ్రీ వసంత మల్లిఛారుసస్వామి ఆలయంలో

విజయవాడ, మే 22 — విజయవాడ బ్రాహ్మణవీధిలో శ్రీ వసంత మల్లిఛారుసస్వామివారి ఆలయంలో జూన్ 13 వ తేదీన గణపతి కుమారస్వామి సవ్రహ, మృత్యుంజయ, దుర్గ, హనుమాన్ తదితర దైవాల ప్రతిష్ట జరుగును.

పై కార్యక్రమాన్ని నిర్వహించుటకు శ్రీ ఖుయిన విరాపనరావు అధ్యక్షులుగా, శ్రీ మనికొండ కాశీవిశ్వేశ్వరం ప్రధాన కార్యదర్శిగా, ఎన్నికైనారు.

శ్రీయుతులు మారం శివరామకోటి గంధి శ్రీరాములు, కొమ్మోకాల గురుస్వామి కంకిపాటి గురునాథం, ఏమూరి చినసిద్ధయ్య కుందం వెంకటేశ్వర్లు, మనికొండ కాశీ విశ్వనాథం, పోపూరి హనుమంతరావు ప్రభృతులు విగ్రహ ప్రతిష్ఠలు చేస్తారు. అదే రోజున అన్నదానం జరుగును.

కలెవరంలో నాటకాల ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, 22 — కలెవరం గ్రామంలో శ్రీ కె. సిసింహారావు అధ్యక్షతన వీరబ్రహ్మేంద్ర స్వామి మహాత్మ్యాలు ఇటీవల ప్రదర్శించిన కళాకారులు నిర్వహించారు.

ప్రతిరోజు పూజలు, అర్చనలు జరిపారు.

శ్రీ పెమూరి రామయ్య బృందం అధ్యక్షతన "సతి సావిత్రి" నాటకం. శ్రీ కె. ఎల్. కాంతారావు బృందంవారి అధ్యక్షతన "పైరావణ - శ్రీ రామమోహనరావు బృందం అధ్యక్షతన మోహినీ భస్మాసుర. శ్రీ ఆంజనేయులు వ్యాపారి అధ్యక్షతన "కుడుక్షేత్రం". శ్రీ ఏమూరి వెంకట్రామయ్య చౌదరి అధ్యక్షతన "బాలనాగమ్మ . శ్రీ కె. వి. పద్మావతి. ఎ. వి. సుబ్బారావు వ్యాట్ అధ్యక్షతన "రామాంజనేయ యుద్ధం" మొదలైన నాటకాలను ప్రదర్శించారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు పేదలకు అన్నదానం జరిగినది.

శ్రీ పంపరాజు నరసరాజు పర్యవేక్షణ కింద ఇది జరిగినది.

బెంగుళూరు కార్పొరేషన్ కౌన్సిల్ హాలు

అక్రమణకు యత్నించిన 63 మంది కార్పొరేటర్ల అరెస్టు

బెంగుళూరు, మే 22 — బెంగుళూరు సిటీ కార్పొరేషన్‌ను స్వాధీనపరచుకొనడానికి 63 మంది కన్నడ వీరులపలిగర్ "కార్పొరేటర్లు" ప్రయత్నించగా వారిని అరెస్టు చేశారు.

బెంగుళూరు సిటీ కార్పొరేషన్‌ను ప్రభుత్వము రద్దు చేసింది. అయితే వారు తమంతలాము కార్పొరేటర్లుగా ఎన్నికయ్యాయమని చెప్పుకొంటూ కార్పొరేషన్‌ను స్వాధీనపరచుకొనడానికి ప్రయత్నించారు.

అరెస్టు అయిన వారిలో మేయర్ అని చెప్పుకొంటున్న శాసనసభ్యుడు శ్రీ పిలర్ నాగరాజ్, "డిప్యూటీ మేయర్" అని చెప్పుకుంటున్న ఎ సంపంగికూడా వున్నారు.

ఒక వృద్ధ స్త్రీ కూడా అరెస్టు అయిన వారిలో వున్నది.

అరెస్టుకు ముందు ఒక అందమైన కుర్చీని (మేయర్‌కుర్చీ). పట్టుకొని వీరంతా దర్జాగా కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలోకి వచ్చి. అక్కడ రోడ్డుపై ఆ కుర్చీని పుంచారు.

అక్కడ "కాలి సమావేశం" జరిపారు. సమావేశం తరువాత కౌన్సిల్ హాలును అక్రమించుకొనడానికి వెళ్ళగా పోలీసులు అరెస్టు చేశారు కార్పొరేషన్ కౌన్సిల్ రద్దు ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని వీరు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మెడికల్ డిపార్టుమెంటు

నోటిఫికేషను

విశాఖపట్నము-ఆంధ్ర మెడికల్ కాలేజియందు మరియు గుంటూరు-గుంటూరు మెడికల్ కాలేజి యందు నడుపబడు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల కోర్సునందు ప్రవేశ ముల- 1970—71.

తేది. 15-7-70 నుండి ప్రారంభింపబడు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల కోర్సునందు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

ప్రోస్పెక్టస్ మరియు దరఖాస్తులను, అభ్యర్థులు, ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం-2. వారికి రు. 1/- (ఒక రూపాయి మాత్రము) మనియార్డరు ద్వారా లేక, కాలేజి ఆఫీసు కౌంటరు వద్ద చెల్లించి పొందిన రశీదుతో దరఖాస్తు చేసి పొందవలెను. మనియార్డరు ఫారములో పెద్ద అక్షరములలో అభ్యర్థి పూర్తిపేరు, అడ్రసు వ్రాయవలెను. మరియు మనియార్డరు కూపనులో "శానిటరీ ఇన్‌స్పెక్టర్సు కోర్సునకు" అని కూడ వ్రాయవలెను, అభ్యర్థుల పేర్లు, అడ్రసులు స్పష్టముగా తెలియుకున్నను మనియార్డర్లు నిరాకరింపబడును. లేక అందుకొన్నను ఫారములు పంపబడవు. పోస్టేజి స్టాంపులతోను, లేక పోస్టలు ఆర్డర్లతోను దరఖాస్తు ఫారములకై పంపిన అభ్యర్థనలు గుర్తింపబడవు.

ఎస్. ఎస్. యల్. సి. గాని లేక దానికి సమానమైన

తెనాలి పంచాయతీ సమితి
చిట్ టెండరు నోటీసు

తేదీ 21-5-1970 ఆర్. సి. నెం. బి 327/70

దిగువ పేర్కొనబడిన పనులకు సీలువేసిన టెండర్లు గుంటూరుజిల్లా పరిషత్ నిబంధనల కంట్రాక్టర్ల మండి తి. 28-5-1970 సాయంత్రము 3 గంటల వరకు జిల్లా పరిషత్ మెంబరు ఆఫీసుగారిచే తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు బి. డి. వో. వారిచే తెరువబడును. టెండరు షెడ్యూల్సు వాటి ఖరీదు తెనాలి పంచాయితీ సమితి కిడుదలకు తెనాలి సబ్ రిజిస్ట్రారీయందు చెల్లించి నదరు చలానా తెనాలి పంచాయితీ సమితి పనిచేయు కాలమందు తి. 23-5-1970 నుండి 25-5-1970 వరకు పొందవచ్చును. ఇతర వివరములు తెనాలి పంచాయితీ సమితి ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రతిమ రరావతు	పూర్తిచేయు వలసిన కాలము	కంట్రాక్టు భద్రతి
		రు. పై.	రు.		
1.	వరదలవల్ల చెడిపోయిన పంచాయితీసమితి తాలూకు బావాపారి పాలెం రోడ్డు రిపేరు చేయుట	5-10	120.00	3 మాసములు	రూ 2
2	తెనాలి పంచాయితీ సమితి నడిగడ్డపాలెం గ్రామం హరిజనవాడలో రీడింగు రూము కట్టుట	5-10	120.00	డిటో	రూ 2
3.	డిటో తోట్లపాలెం గ్రామ హరిజనవాడ యందు రీడింగు రూము కట్టుట	5.10	75.00	డిటో	రూ 2
4.	డిటో వేటపాలెం గ్రామములోని హరిజనవాడయందు ఎలిమెంటరీ స్కూలు భవనము కట్టుట	5.10	100.00	డిటో	రూ 2
5.	బూతుమర్రి హరిజనవాడలో రేడియో మరియు రీడింగు రూము కట్టుటకు	5.10	100 00	డిటో	రూ 2

(సం) పి. బాపయ్య.
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
రహదారులు - భవనముల శాఖ
చిట్ టెండరు నోటీసు

నెం. 4/70-71

తి. 10-6-70 వ తేదీ సాయంత్రం 3 గం. 30 ని. వరకు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో నమోదుకాబడిన i మండి iii వ క్లాసు కంట్రాక్టర్ల మండి మాత్రమే ఈ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు టెండరు షెడ్యూలు ఖరీదు (ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు ఇవ్వబడదు). "ఎగ్జిక్యూటివ్ యింజనీరు (ఆర్. అండ్ బి.) వారి కాతాకు iiird other Remittance" నకు జమకట్టిన చలానాతోపాటు తి. 28-5-1970వ తేదీ లోపుగా సూపరింటెండింగ్ యింజనీరు పి. డిజ్లు., డి. (ఆర్ అండ్ బి) ఏలూరు చేరునట్లుగా పంపుకొనవలెను.

టెండరు షెడ్యూళ్ళు తి. 1-6-1970 వ తేదీనుండి తి. 8-6-70 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే యివ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు.

వ. నెం.	పని వివరములు	ఎగ్జిక్యూటివ్ యింజనీరు	షెడ్యూలు ఖరీదు	ప్రతిమ రరావతు సొమ్ము	కాంట్రాక్టు కాల పరిమితి
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	గుంటూరు - పొందుగుల రోడ్డు కి. మీ. 40.00నుండి 48 00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	సైక్లోనడామేజి వర్క్సు డివిజన్ గుంటూరు	రూ. 63.00	రూ. 3,350/-	9 నెలలు
2.	గుంటూరు - హైదరాబాద్ రోడ్డు కి.మీ. 65 00 నుండి 71.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	"	63 00	3,200/-	9 నెలలు
3.	గుంటూరు - హైదరాబాద్ రోడ్డు కి మీ. 71.00 నుండి 81.18 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	"	63.00	8,400/-	9 నెలలు
4.	దాచేపల్లి నాగార్జున కొండ రోడ్డు కి.మీ. 0.00 నుండి 5.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	"	63.00	4,500/-	9 నెలలు
5.	దాచేపల్లి . నాగార్జునకొండ రోడ్డు కి మీ. 7.00నుండి 10.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	"	63.00	3,300/-	9 నెలలు
6	చీరాల - ఒంగోలు రోడ్డు కి.మీ. 21.88 నుండి 31.194(మైలు 63/0 నుండి 61/0) వరకు ప్రత్యేక మరమ్మత్తులు	ఒంగోలు	103.00	25,000/-	9 నెలలు
7.	చీరాల - ఒంగోలు రోడ్డు కి. మీ. 31.194 నుండి 41 10 (మైలు 61/0 నుండి 71/3) వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	"	103.00	25 000/-	9 నెలలు
8.	నుద్రాసు - కంకణాల రోడ్డు కి మీ. 47.00 నుండి 60.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఏలూరు	103.00	18,800/-	12 నెలలు
9.	ఏలూరు - పెదపాడు రోడ్డు కి. మీ. 11.26 నుండి 18.22 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	"	63.00	11 600/-	9 నెలలు
	నూజివీడు - లంకల కోడేరు [illegible] కి. మీ. 0.00 నుండి [illegible] వరకు ప్రత్యేక మరమ్మత్తులు [illegible]		63.00	10,000/-	9 నెలలు

పి. ఎతిరాజులు,
సూపరింటెండింగ్ యింజనీరు,
తిట్లు డి. (ఆర్ అండ్ బి)
ఏలూరు.

పంచాయతి ఎన్నికల నిర్వహణ విధానంలో కొన్ని ముఖ్యలోపాలు
—శాసనసభ్యుడు శ్రీ బూరగడ్డ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, మే 22 —

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో పెద్ద అవకతవకలుకలవని, ఎన్నికలు 1964 పంచాయతీచట్టం ప్రకారం జరుగుతుందగా, ఓటర్ల జాబితాలు ఎలెక్షన్ కమిషనర్ నిబంధనల ప్రకారం సిద్ధం చేయబడినవని శాసనసభ్యుడు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ నిరంజనరావు తన ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేస్తున్నారు:

"సంతానం కమిటీవారు స్థానిక సంస్థలకు జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీలు మునిసిపాలిటీలకు ప్రత్యేకంగా ఎలెక్షన్ కమిషనర్‌ను నియమించాలని సిఫారసు చేశారు. ఈ కమిటీ నివేదిక అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు నిజానికి ఎలెక్షన్ కమిషనర్‌ను నియమించడానికి అవసరమైనంత ఆర్థిక స్తోమత లేదన్న కారణంపై ఈ సిఫారసును ప్రభుత్వం తిరస్కరించింది. ఈ పరిస్థితిలో పంచాయతీ ఎన్నికలు 1964 పంచాయతీ చట్టం ప్రకారం జరుగుతుండగా ఓటర్ల జాబితాలు స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ (ప్రజాప్రాతినిధ్య చట్టం) ఓటర్ల జాబితాలను సవరించి తయారై నాయి రెండవదటం ప్రకారం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఉత్తరువులపై అప్పీల్ ఎలెక్షన్ కమిషనర్‌కు అప్పీల్ చేయవచ్చు. కాని పంచాయతీ చట్టం ప్రకారం ఓటర్ల జాబితాలు తుదిసారిగా ప్రకటితమైనప్పుడు వాటిపై అప్పీల్ చేయడానికి వీలులేదు. ఇటీవల ప్రకటించిన పంచాయతీ ఓటర్ల తుది జాబితాలలో సర్పంచుల పేర్లు, ఇతర ప్రముఖుల పేర్లు చేర్చకుండా వున్న సంఘటనలు కలవు.

"మొత్తం రాష్ట్రంలో ఓటర్ల జాబితాలు అన్నుకానికి దొరకకపోవడం మరొక చెప్పదగిన లోపం. ప్రకటించిన ఓటర్ల తుది జాబితాలు సర్పంచులకు, లేదా గ్రామాధికారులకు మాత్రమే లభ్యమైనాయి. ప్రతిపక్ష అభ్యర్థులు వాటిని సంపాదించి, ప్రచారంచేసికొనే అవకాశం లేకపోతున్నది.

"పంచాయతీ ఎన్నికల నిర్వహణ విధానంలో మరొక ప్రధానమైన లోపంగూడా కలదు. ఎంక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు 14-1-70న ఓటర్ల తుది జాబితాలను ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రకటించారు. ఆ జాబితాలు సమగ్రమైనవి, అవి ఇళ్ళు, బ్లాకు నెంబర్ల ప్రాతిపదికపై తయారుచేయబడ్డాయి. కాని, 19-4-70న పంచాయతీ ఎన్నికలకు ప్రకటించిన ఓటర్ల తుది జాబితాలు వాటికి పూర్తిగా భిన్నమైనవి. ఈ జాబితాలలో ఇళ్ళు, బ్లాకుల ప్రాతిపదికపై ఓటర్ల నెంబర్లు ఇవ్వబడలేదు. ఇది సహజ వ్యాధ నూత్రానికి విరుద్ధం."

లారీతో జీప్ ఢీకొనగా ఇద్దరి దుర్మరణం
కర్నూలువద్ద దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మే 22 — ఇక్కడికి సుమారు 23 మైళ్ళ దూరంలో పోసయాజులపల్లి వద్ద పిన్న ఉదయం లారీతో జీపు ఢీకొనగా ఇద్దరు దుర్మరణం చెందారు.

జీప్ నంద్యాల నుంచి హైదరాబాద్ వెళుతున్నదు. ఎదురుగా వస్తున్న లారీతో ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది.

జీప్ యజమాని శ్రీ మదుసూదనరెడ్డి అక్కడికక్కడే మరణించారు. డ్రయివరు ఆసుపత్రికి తీసుకుని వెళుతుండగా మరణించారు. లారీ డ్రయివరును అరెస్టుచేశారు. కాలూకా పోలీసు ఇన్ స్పెక్టరు కేసును దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీ రామకోటీశ్వరరావు మృతికి సంతాపం

గుంటూరు మే 22 — శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త నేడొక ప్రకటన చేస్తూ "త్రిపేజీ" పత్రికా సంపాదకులు శ్రీ కొలచెన్ను రామకోటీశ్వరరావు మృతికి తమ ప్రగాఢమైన సంతాపాన్ని వ్యక్తపరచారు.

ఆయన నిరాడంబరుడు. ఆయనను కోల్పోవడం ఆంధ్రప్రదేశ్‌కు, గ్రంథాలయోద్యమానికి తీరనిలోటు అని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త తమ సంతాపం వ్యక్తపరచారు.

దాల సారస్వత పరిషత్తు

నిజాబుబ్బుం, మే 22 — ఇక్కడి హిందు రీడింగురూమ్‌లో 23వ తేదీ నాయుళ్ళపేట అనే గంటాలు ప్రొఫెసర్ కె. ఆర్. నృసింహం అధ్యక్షతన దాల సారస్వత పరిషత్తు సమావేశం జరుగుతుందని కార్యదర్శి శ్రీ మహాగ్ తెలియజేశారు.

మునుటి ఉదయం తొమ్మిది గంటలకు స్త్రీల రచనాపఠనం వుంటుంది. సాయంత్రం మూడు గంటలకు ఎకాల బ్యూరియల్ కాలేజీలో రచయితల గోష్ఠి జరుగుతుంది.

కర్నూలు, మే 22 — తుంగభద్ర ఇండస్ట్రీస్‌లో పెట్టు లోనకోసం నిరాహార దీక్ష జరుపుకున్న ఇద్దరు కార్మికుల పట్ల నాయకులు ప్రకటించవలసిన నిన్న ఫ్యాక్టరీలోని కార్మికులు సమ్మె చేశారు.

సర్పంచ్ పదవి వేలం పాట
సుంకేసుల గ్రామంలో రు 8,100 లకు కొట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మే 22 — కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు తాలూకాలో చెందిన సుంకేసుల గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని వేలం పాట జరపగా ఒక అభ్యర్థి దాన్ని రు 8,100 లకు కొట్టివేయించుకొన్నాడు.

ఈ గ్రామంలో శ్రీ యెన్నం వెంకటసుబ్బారెడ్డి, శ్రీ తువ్వా రామిరెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేసుగోరారు.

ఉన్న ఆదాయం వేలంలో శ్రీవెంకట సుబ్బారెడ్డి అత్యధికమైన మొత్తానికి పాట పాడాడు. ఆయన ప్రస్తుతం సర్పంచ్‌గా వున్నారు.

శ్రీ సుబ్బారెడ్డి వేలంపాట మొత్తంతోపాటు గ్రామంలో పన్నుల రూపాయలు లక్షిటిని చెల్లించవలసి వుంది. దాదాపు మూడు వేల రూపాయలవరకు పన్నుల బకాయిలు వున్నాయి.

బందరులో రజకుల సత్యాగ్రహం కొనసాగింపు

బందరు, మే 22 — ఇక్కడ సుమారు 80 లాండ్రీలను చెందినవారు, సుమారు అయిదు వేల మంది రజకులు మొన్నటి నుంచి చేస్తున్న సత్యాగ్రహం ప్రశాంతంగా కొనసాగుతున్నది.

రజక వృత్తికి కావలసిన పంచివీటి సరఫరా, చెరువుల కేటాయింపు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించవలసినవి మీ అభ్యర్థిస్తున్నారు.

ఈ సందర్భంగా మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్‌తో వీరు జరిపిన చర్చలు విఫలమయాయి.

ప్రస్తుతం మునిసిపాలిటీకి తగు అర్థిక వనరులు లేవని చైర్మన్ వీరి కోర్కెలను విరాకరించినట్లు తెలుస్తున్నది.

రజకులు కలెక్టరుకు, ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తులు పంపుకున్నా అవి పరిశీలనలేదని తెలుస్తున్నది.

సత్యాగ్రహంలో నిత్యం అయిగురుడు పాల్గొంటున్నారు.

మొన్న శ్రీ రొయ్యూరు వెంకయ్య అధ్యక్షతన జరిగిన సభలో సర్వశ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, ఇల్లూరి వెంకటనారాయణ, కొండేటి సుబ్బారావు, డాక్టరు పద్మనాభరావు, ఆర్. లక్ష్మయ్య సభ్యులుగా ఉపన్యసిస్తూ రజకుల కోర్కెలను బలపరిచారు.

శ్రీవేమవరపు వెంకటేశ్వర్లు రాయకల్వాల 23 వ తేదీన ఉపన్యాసం. ప్రజిరన, సభ జరుగుతుంది.

6 వ తరగతి ఎంట్రెన్స్ పరీక్షలు
కృష్ణాజిల్లాలో మే 28 నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మే 22 — కృష్ణాజిల్లాలోని అన్ని వెకండరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో దిగువ కార్యక్రమం ప్రకారం 6 వ తరగతి ఎంట్రెన్స్ పరీక్షలు జరగనున్నట్లు జిల్లా విద్యాధికారి ప్రకటిస్తున్నారు:

మే 28 వ తేదీన ఇంగ్లీషు, తెలుగు ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభం; 29 వ తేదీన లెక్కలు: 30 వ తేదీన సాధారణ విజ్ఞానం.

పంట కాల్వలకు మరమ్మతులు
శ్రీ నిరంజనరావు విజ్ఞప్తి

బందరు, మే 22 — కాసు సభ్యులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు నేడొక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"పంటనీరు పారడం, మురుగునీరును పోవడం వ్యవసాయానికి ప్రధానం. ప్రభుత్వం వారు నీటి తీరువా భూమి పన్ను వసూలు చేస్తున్నారు. పంట కాల్వల మరమ్మతులను తమిళనాడు, మైసూరు రాష్ట్రాలలో ఎకరాకు అరు రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ విధంగా ఆ రాష్ట్రాలకు అయిదవ ఫైనాన్స్ కమిషన్ వారు అరు రూపాయల చొప్పున కేటాయించడం జరిగినది.

"మన రాష్ట్రంవారు ఎకరాకు నాలుగు రూపాయలు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. కృష్ణా, గోదావరి డెల్టాలలో 20 లక్షల ఎకరాలకు ఇచ్చే 80 లక్షల రూపాయలలో 60 లక్షల రూపాయలు నిల్వాయి జీతాలకే ఉపయోగపడుతున్నది.

"కృష్ణా, గోదావరి డెల్టాలో పున్న పంట కాల్వలకు ఖర్చుపెట్టే నిమిత్తం 20 లక్షల రూపాయలు ఏ మాత్రం సరిపోదు వరికరాదీవల్ల కాల్వల చివరి భాగాలలో పున్న రూపులకు. అనకట్టకు చివర జాలూకాలు ఉదాహరణకు బందరు తాలూకా వంటి తాలూకాలకు నంటనీరు లభించక ఇప్పటికే మూడు తుపానులవల్ల దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్న రైతులకు మూలగుమ్మున్న నష్టపై బాటికాయపడినట్లుగా వున్నది."

రేపల్లెలో దొంగతనం

రేపల్లె మే 22 — ఇక్కడి అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు శ్రీ నాదుమంచి రామప్రసాద్ రైల్వే క్వార్టర్సులో గత ఆదివారంనాడు దొంగలు పడి సుమారు నాలుగు వేల రూపాయల కిమ్మత్తుగల బంగారం, వెండి, జరీ వీరలను దోచుకుపోయారు.

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎల్. నారాయణ, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కృష్ణారావు అన్వేషణ దర్యాప్తు చేస్తున్నారు.

వివాహ మహోత్సవాలు

విజయవాడ, మే 22 — ఏలూరులో సెంట్రల్ ఎక్సైజుకు చెందిన శ్రీ ఎం. ఎస్. రావు ఏకైక పుత్రుడు, "ఆంధ్రజ్యోతి" సబ్-ఎడిటర్ చిరంజీవి కడపమూర్తికు, విజయవాడకు చెందిన శ్రీ అన్నెం వెంకటరెడ్డి ప్రథమ పుత్రిక సౌభాగ్యవతి ప్రేమజ్యోతికి 21వ తేదీ రాత్రి తిరుపతిలో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

• • •

తెనాలి, మే 22 — తుమ్మపూడికి చెందిన ప్రముఖులు శ్రీ సూర్యదేవర నరసింహ నాయుడు చతుర్థ పుత్రిక సౌభాగ్యవతి రాధాకుమారికి నందిగామ తాలూకా తొర్రగుంటకు చెందిన ప్రముఖులు శ్రీ వాసిరెడ్డి కోటయ్య జ్యేష్ఠపుత్రునికి 16వ తేదీరాత్రి కర్పూరాత్ స్వగృహంలో వివాహం జరిగినది. పురప్రముఖులు, పెద్దలు ఆశీర్వదించారు.

• • •

గుడివాడ, మే 22 — స్థానిక ప్రముఖులు శ్రీ అమ్మిశెట్టి వెంకటరావు సుపుత్రుడు శ్రీమతి సీతారామమ్మ కుమారుడు శ్రీ మల్లికార్జునరావు జ్యేష్ఠ పుత్రిక సౌభాగ్యవతి రత్నకుమారికి, శ్రీ గుండమూరి వాసుదేవమూర్తి సుపుత్రుడు శ్రీ రాధాకృష్ణమూర్తి జ్యేష్ఠపుత్రునకు విరంచి ప్రధానాలయంలో ఇక్కడి సత్యనారాయణపురంలో 21 వ తేదీ రాత్రి వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

• • •

రేపల్లె, మే 22 — గుంటూరుజిల్లా స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ వెలిగళ్ళ వెంకటసుబ్బయ్య జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి వాసేశ్వరరావుకు శ్రీ కొల్లి సుబ్బారావు కుమార్తె సౌభాగ్యవతి కాంతకుమారికి టిలేజులో 17 వ తేదీన రాత్రి స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మంకిన వెంకటనారాయణ అధ్యక్షతన వివాహం జరిగినది. ఆదర్శ రంగా. శ్రీ గొలు అప్పన్న, శ్రీ తిమ్మారెడ్డి మొదలయిన పెద్దలు మరియు వధూవరులకు ఆశీస్సులు అందాయి.

• • •

తెనాలి, మే 22 — వడ్లమూడికి చెందిన ప్రముఖులు శ్రీ దేవతక్తుని కోటేశ్వరరావు జ్యేష్ఠపుత్రిక సౌభాగ్యవతి రామముక్తి చేరితో ఉమ చెందిన శ్రీ పాటిబండ్ల వాసేశ్వరరావు జ్యేష్ఠపుత్రుడు చిరంజీవి క్రాంతికుమార్‌కు 17 వ తేదీ రాత్రి కర్పూరాత్ స్వగృహంలో వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. ప్రముఖులు, పెద్దలు ఆశీర్వదించారు.

• • •

తెనాలి, మే 22 — తుమ్మపూడికి చెందిన ప్రముఖులు శ్రీ సూర్యదేవర నరసింహ నాయుడు చతుర్థ పుత్రిక సౌభాగ్యవతి రాధాకుమారికి నందిగామ తాలూకా తొర్రగుంటకు చెందిన ప్రముఖులు శ్రీ వాసిరెడ్డి కోటయ్య జ్యేష్ఠపుత్రునికి 16వ తేదీరాత్రి కర్పూరాత్ స్వగృహంలో వివాహం జరిగినది. పురప్రముఖులు, పెద్దలు ఆశీర్వదించారు.

• • •

విజయవాడ, మే 22 — స్థానిక కోనేరు టిప్ సెంట్రల్‌స్కూలు ప్రెసిడెంటు గుడిపల్లికి చెందిన ప్రముఖులు శ్రీ పెద్ద వెంకటసుబ్బయ్య ద్వితీయ పుత్రుడు చిరంజీవి రామారావుకు, శ్రీ బత్తుల వెంకయ్య పుత్రిక సౌభాగ్యవతి లక్ష్మీకాంతారావుకు ఇక్కడి కైవల్యమిల్లర్స్ హోలులో 21 వ తేదీ రాత్రి వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

• • •

నూజివీడు, మే 22 — స్థానిక ప్రముఖ అడ్వొకేట్ శ్రీ మంకిన వెంకటసుబ్బయ్య చౌదరి తృతీయ పుత్రుడు చిరంజీవి జగన్నాథరావుకు, కృష్ణాజిల్లా కమలూరుకు చెందిన ప్రముఖులు శ్రీ యలమంచిలి రామకోటయ్య పుత్రిక సౌభాగ్యవతి దేవి కృష్ణకుమారికి 21వ తేదీ రాత్రి చిలకలపూడి వాసుదేవరంగస్వామి దేవాలయంలో వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

కోనసీమలో గాడ్పుల ఉధృతి
సోడాల ధరల పెరుగుదల

("ఆంధ్రజ్యోతి"విలేకరి)

అంబాజీపేట, మే 22 — కోనసీమ అనగానే ప్రపంచం ఇదేదో సింగిరిలా ఉంటుందని అనుకోవడం సహజం. అలాంటి కోనసీమలో మున్నెన్నడు లేని మండు టెండలు ఈ ఏడు కాచి ప్రజలను కలవరపెడుతున్నాయి.

గత వారం రోజులలోను గరిష్ఠ ఉష్ణోగ్రత 112 (వారన్ హైట్) వరకు ఉంది.

ప్రజల పైనుండిన జీవిత కార్యక్రమాలలోకూడా మార్పులు చేసికోవలసివచ్చినది.

సోడాల ధరల పెరుగుదల

కోనసీమ గ్రామాలలో సోడాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయిదు పైసలకు అమ్మే సోడాధర 7, 8, 10, 15 పైసల వరకుహెచ్చి పెంచి బహిరంగ తోటనిరీతిలోవారు విక్రయిస్తున్నారు.

సాధారణంగా సోడాగ్లాస్ సిలెండరుధర రు 25 వుండేదని, ఆ రేటును మార్చి మధ్య వరకుకూడా ఇచ్చారని, మార్చి ఆఖరువారం నుంచి వరుసగా 35 38 40,50,60 వరకు పెంచి విక్రయంచేస్తూ ప్రస్తుతం రు 70 లకు సిలెండరు ఇస్తున్నారని, సుమారు మూడు రెట్లధర పెరిగినట్టు తెలుస్తున్నది.

వడగాడ్పులకు భీమవరం అధ్యాపకుని దుర్మరణం

భీమవరం, మే 22 — స్థానిక డి. ఎన్. ఆర్. కళాశాలలో ఇంగ్లీషు దాన ప్రధాన అధ్యాపకులు డాక్టరు సి. లక్ష్మణ్ శాస్త్రి హఠాత్తుగా విజయవాడలో రైలులో 16వ తేదీన వడగాడ్పుకు గురయి మరణించినదని సానుదాపాతిని తెలుపుతూ స్థానిక కాలేజి కమిటీవారు అధ్యాపకులు, సిబ్బంది సంయుక్త సమావేశాన్ని జరిపి సంతాప తీర్మానం కావించారు.

సభవారు శ్రీ శాస్త్రి ప్రతిభా విశేషాలను ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

గ్రామోద్యోగుల సంఘం

విజయవాడ, మే 22 — ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం 30వ వార్షిక మహాజనసభ ప్రెసిడెంటు శ్రీ గోనేని నాగేశ్వరరావు అధ్యక్షతన కాకినాడ సూర్య కళామందిరంలో 29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ తెలియజేశారు.

సంఘం కార్యవర్గం సమావేశం 24వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కాకినాడ జెన్నెట్ కళ్ళలో జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి మే 23, శనివారం 7 వ పేజీ

ఆకాశవాణి

ఆదివారం మే 24

విజయవాడ
(357 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, 6-10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 పాలంపనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతకథన, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 బొమ్మరిల్లు, మ॥ 11-45 చిత్రగీతి, 12-30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1.40 ఎనిడీవంటలు 1-50 తెలుగులో వార్తలు, 3-00 నందనార్ నాటిక, 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 బుర్రకథ, 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6-30 బుర్రకథ, 7-00 తెలుగులో వార్తలు, 7-15 పంటసీమలు, 7-45 తరుణభారతి, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 రాగం, తానం, పల్లవి, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 అనగనగ, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ
405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.25 వందేమాతరం, 6-30 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత కథన, 7.45 స్తుతిమాల, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 వయోలిన్, 12-30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి 1-30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రనీమ, 1-50 తెలుగులో వార్తలు, 3.00 నందనార్ నాటిక, 5-55 ప్రసారవిశేషాలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-25 వ్యవసాయదారులకు, 6-30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు, 8 25 ఈ మానవపాట, 8 30 మీరు కోరిన పాటలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 రాగం, తానం, పల్లవి, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి
288 మీ (1060 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సుగంధసంగీత, 7.00 వయోలిన్, మ॥ 2-10 ఉర్దూలో వార్తలు, 2-20 సుగంధసంగీత, 8-40 హిందీలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 అనగనగ, ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ
416-7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం, 7 15 తమిళంలో వార్తలు, 8-45 నేయర్ విజృంభణ, 10-55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-00 వీణ, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, 3.00 చిత్రగానం, సా॥ 5-30 కార్మికుల కార్యక్రమం, 6-00 కార్యక్రమ వివరణ, 7.15 తమిళంలో వార్తలు 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 అనగనగ, ప్రసారసమాప్తి.

మద్రాసు—బి
211-3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంబలి గీతం, 8-15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 2-00 బొమ్మ ఏడ్చింది వాటిక, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 కార్యక్రమవివరణ, 7.00 తెలుగులో వార్తలు, 7.30 గీతమాలిక 8.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 వ్యాటలిట్, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 ప్రసారసమాప్తి.

బందరు సమీపంలో ట్రాక్టర్‌కు ప్రమాదం
ఇరువురు స్త్రీల మృతి: 17 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మే 22 — ఒక ట్రాక్టర్ 33 మంది వ్యవసాయ కూలీలతో నందిగామ నుంచి కొరంగి వెళుతూవుండగా బందరు-గుడివాడ రోడ్డులో ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో ఒక ప్రమాదానికి గురియై బోల్తాపడింది. ఈ సందర్భంగా ఇరువురు స్త్రీలు మరణించారు.

బందరు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పడిమాజాన్ మోహనరావు ఆ రోజున వెడుతూ అక్కడి అగి 17 మంది గాయపడ్డవారిని బందరు ఆస్పత్రికి చేర్చారు. వీరిలో ఏడు మందిని ఆస్పత్రిలో చేర్చుకొని మిగిలిన వారిని ప్రథమ చికిత్స అనంతరం పంపివేశారు.

గాయపడినవారి నుంచి ప్రకటనలు రికార్డుచేశారు. ట్రాక్టర్ డ్రైవర్ పారిపోయినట్టు తెలుస్తున్నది.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 21

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise

మసీదులు, దేవాలయాలలోకి పోలీసుల ప్రవేశానికి అధికారం

మత కలహాల నివారణకు అవసరమని పి. ఎస్. పి. చైర్మన్ సూచన

జాతీయ సమైక్యతా సంఘం కేవలం తీర్మానాలతో సంతృప్తిపడితే దానికి వెంటనే స్వస్తిచెప్పడం మంచిది కాగలదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 22—

మత కలహాలను అణచివేయడంలో పరిపాలనాయంత్రాంగానికి సహాయపడ్డానికి వీలుగా పోలీసు సి. ఐ. డి. లు మసీదులలో, దేవాలయాలలో, ఇతర పవిత్ర స్థలాలలోకి ప్రవేశించడానికి అధికారం కల్పించాలని ప్రజాసోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎన్. జి. గోరే సూచించారు.

ప్రజా సోషలిస్టు పార్టీ వారిక "జనత" రాబోయే సంపాదకీయంలో ఈ సూచన చేశారు. ఈ వారికకు శ్రీ గోరే సంపాదకులు.

మత కలహాలను రెచ్చగొట్టే ఎజెంట్స్ వివిధ ప్రాంతాలలో వున్నట్టు మత కలహాలు తరచు తలఎత్తడాని, ఎరిపోలించినప్పుడు వెల్లడవుతున్నదని. అందుచేత సి. ఐ. డి. లకు అట్టి అధికారం ఇవ్వవలసిన అవసరం వున్నదని పేర్కొన్నారు.

మహారాష్ట్రలో మతకలహాలను గురించి ఆ సంపాదకీయంలో ప్రస్తావించి, నెమ్మదిరికానికి అంకితమైన ప్రభుత్వం ఇతర సంస్థలను ఏర్పరిచడం తన కర్తవ్యమైనా కాదా తుదిమిద్దియం గైకొనాలని వివరించారు.

ఇంత రక్తపాతం, నష్టం జరిగిన తరువాతకూడా ప్రధాని అధ్యక్షతనగల జాతీయ సమైక్యత సంఘం తీర్మానాలతోను, వ్యాఖ్యల విధారణతోను, మంత్రుల, ప్రముఖుల ఎన్నికలతోను సంతృప్తిపడితే ఈ వ్యవహారానికి స్వస్తిచెప్పడం సముచితంగా వుంటగలదని ఆ సంపాదకీయంలో పేర్కొన్నారు.

"ఈశ్వర్ అల్లా తేరే నామ్ సద్బుద్ధి సన్మతి దే భగవాన్" అంటూ భజనలు చేస్తూ ఇంతవరకు కాలం గడిపామని, దీనితో సమస్యలు పరిష్కారం కావని తేలినదని కూడా ఆ సంపాదకీయంలో వివరించారు.

గాంధీజీపై టిబెటన్ భాషలో గ్రంథం

బుద్ధ జయంతి సందర్భంలో కేంద్రమంత్రి శ్రీ కరణ్‌సింగ్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ మే 22 బుద్ధుని 2514 వ జయంతి సందర్భంలో గాంధీజీపై టిబెటన్ భాషలో వ్రాసిన గ్రంథాన్ని నిన్న ఇక్కడ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కరణ్‌సింగ్ ఆవిష్కరించారు.

బుద్ధుని బోధలు భారతీయ సంస్కృతిలో భాగంగా మారాయని ఆయన అన్నారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ మాట్లాడుతూ బుద్ధుని సందేశం ఎంతో ఉన్నతమైనదనీ, ఇప్పటికీ మహాత్ములను, మేధావులను ఆకర్షిస్తున్నదని అన్నారు. బుద్ధుని బోధలు ప్రస్తుత ప్రపంచానికికూడా వర్తిస్తాయని అన్నారు.

ఇంతకుపూర్వం శ్రీ కుషక్ బకులా (ఎం. పి.) మాట్లాడుతూ బుద్ధుని బోధలను గురించి వివరించడం కంటె వాటిని ఆచరించడ సముచితంగా వుండగలదని అన్నారు.

నేపాల్ రాజు, దలైలామా సందేశాలను పంపారు.

ఢిల్లీలోని పెద్ద విహారాలలో బుద్ధుని జయంతి ఉత్సవం జరిపారు.

జగజ్యోతి విహారంలో జరిగిన సభలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుతో పాటు లావోస్, జపాన్ రాయబారులు కూడా ప్రసంగించారు. బుద్ధుని పాలరాతి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

భారత తీరానికి సోవియెట్ నౌకలు

బొంబాయి, మే 22 భారతదేశానికి సోవియెట్ యూనియన్ 12 నౌకలను అమ్మజూపినట్టు భారత నౌకాసంస్థ చెయిర్మన్ శ్రీ శ్రీతత్వం చెప్పారు.

సోవియెట్ యూనియన్ నుంచి వచ్చిన ఇరువురు సభ్యుల బృందం ఈ విషయమై తమతో చర్చించింది. నౌకల సాంకేతిక వివరాలను అందిస్తేనేమని ఆయన అన్నారు.

పి & టి డిపార్టుమెంటు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (సిటీ) హైదరాబాదు-27 వారికి ఈ క్రింద మెంబర్ హెచ్.పి.ఒ & పి.ఎం. వారి క్వార్టర్లు విక్రయించుటకు టెండర్లు తీసికొనుట మరియు వాటిని తెరచు తేదీని ది 28-5-70. పా॥ 3-30 గంటల వరకు పొడిగించబడినది.

ఎస్టిమేట్ ఖరీదు రూ. 2 71,260/-. ఎర్నెస్టు మని రు. 6.782/-. టెండరు వారములు రూ 15/- వంతున ఒరిజినల్ ఇన్‌కమ్ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు మరియు ఎన్‌లిస్టుమెంటు ప్రూఫ్ చూపించి ది 26-5-70 వరకు పొందవచ్చును. మిగతా షరతులలో మార్పులేదు

davp 710 (100)/70

విచిత్రమైన వేలంపాట

రాజకోట, మే 22 — ఒక ఉత్సవానికి ఎప్పటి ప్రారంభోత్సవం చేయాలనే విషయాన్ని నిర్ణయించడానికి వేలంపాట పెట్టిన అపూర్వ సంఘటన ఒకటి తెలియవచ్చింది.

గుజరాత్ రెవిన్యూ మంత్రి ప్రేమ్‌జీభాయ్ ప్రేమ్‌జీ భాయ్ ఠాకర్ మంచువా అను గ్రామంలో ఇట్టి విచిత్ర పద్ధతిని అవలంబించారు. శ్రీ ఠాకర్ మంచువా ఎమ్మెల్యే కేవన్ సాన్జిభాయ్ ఒక లక్ష వ్యయంతో నిర్మించిన గ్రంథాలయ భవనానికి ప్రారంభోత్సవం జరపడానికి వెళ్ళారు.

సాన్జిభాయ్‌కి ఇబ్బడిముబ్బడిగా నిధిని రాబట్టడంకోసం హైస్కూల్ భవన ప్రారంభోత్సవంచేసే హక్కును వేలంపాటకు పెట్టడానికి నిర్ణయించారు.

సామాన్యమైన దుస్తులు ధరించిన అభ్యుదయ కాంక్షకుడు శ్రీ భగత్ మంజిభాయ్ జీవావతో ముందుకువచ్చి అరువేల రూపాయలవరకు వేలం పాడ వారాడు.

ఆయన హర్షధ్వానాల మధ్య రిబ్బన్‌ను కత్తిరించి పాఠశాల మాతృ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో కొత్త ఐక్య సంఘటన

కలకత్తా, మే 22 — మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీతో కలసి అన్ని పార్టీల ఐక్యసంఘటన నిన్న ఏర్పడింది.

కొత్త ఐక్యసంఘటనలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, ఆర్.సి.పి.ఐ. ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు) బోల్షివిక్ పార్టీ, విప్లవ బంగ్లా కాంగ్రెసు వున్నాయి.

పెళ్ళిలో అపార్థాలు: కొట్లాట

ఒకని దుర్మరణం

హైదరాబాద్, మే 22— పెళ్ళిసంబరంగా వచ్చిన అపార్థాల మూలంగా ఆనందపురం జిల్లా వ్యాసపురం గ్రామంలో కొట్లాటలు జరిగగా ఒక వ్యక్తి మరణించడం, మరి ఇరువురు తీవ్ర గాయాలకు గురికావడం జరిగింది.

గత శనివారంనాడు జరిగిన రెండు పెళ్ళిళ్ళపై అపార్థాలు వచ్చినవి. ఒక వర్గానికి చెందిన 15 మంది ఆవరి పక్కలోని మిద్దెపైకి దాడిచేసి కొట్లాడగా ఒకరు మరణించారనీ, ఇరువురు గాయపడ్డారని అధికార సమాచారం తెలుపుకున్నది.

ప్రసిద్ధ వేసవి విశ్రాంతి కేంద్రమైన నంది హిల్స్‌లో యాత్రికులకు ఆధునిక సౌకర్యాలతో హోటల్ లేని కొరత రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన హోటల్ "స్కయి లైన్"తో తీరిపోనున్నట్టు బెంగుళూరు వార్త.

పరిశ్రమ అభివృద్ధికి ఎదురుదెబ్బ

మందుల ధరల కంట్రోల్ ఉత్తరువుపై శ్రీ ఎమ్. ఎల్. సేఠ్ విమర్శ

బొంబాయి, మే 22 — మందుల ధరల కంట్రోల్ ఉత్తరువు. పరిశ్రమ అభివృద్ధి దృష్ట్యా కొత్తమందుల పరిశోధన అవసరాల దృష్ట్యా "పెనుకడుగు" వంటిదని దారతీయ రసాయన ఉత్పత్తిదారుల సంఘం పేర్కొన్నది.

కంట్రోల్ ఉత్తరువు సమాజానికి గాని, పరిశ్రమకు గాని ఏమాత్రం సహాయపడదని సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎల్. సేఠ్ అన్నారు.

మూడు సంవత్సరాల క్రితం వున్న ఖర్చుల స్వరూపం ఆధారంగా ఈనాటి ధరలను నిర్ణయించడం సరికాదని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికలో శాస్త్రీయ పరిశోధన

531 కోట్ల రూపాయల కేటాయింపుతో ప్రస్తుతపు కృషి ద్విగుణీకృతం కాగలదట

మెట్టసాగు పద్ధతుల అభివృద్ధి విషయమై ప్రత్యేక శ్రద్ధ

న్యూఢిల్లీ మే 22—

నాల్గవ ప్రణాళికలో ఆరు ప్రధానమైన పరిశోధక రంగాలకు 531 కోట్లు కేటాయించడంతో శాస్త్రీయ పరిశోధన కృషి ద్విగుణీకృతం కాగలదని అంచనా వేస్తున్నారు.

అణుశక్తి, శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి, రక్షణ శాఖ పరిశోధన, వ్యవసాయ, వైద్య పరిశోధన, సైంటిఫిక్ సర్వే, అభివృద్ధి విభాగాలకు ఈ మొత్తాన్ని కేటాయించారు.

ఈ ఆరు రంగాలలో పరిశోధన కృషిలో సమగ్రమైన మార్పులను కూడా తీసుకువస్తారు.

మూడవ ప్రణాళికతో పోల్చితే కొన్ని సంస్థలకు కేటాయింపులో రెట్టింపు అయినవి.

పరిశోధనకు కేటాయించిన మొత్తంలో హెచ్చు భాగం అణుశక్తి అభివృద్ధికి జరిగింది. దానికి 160 కోట్లు కేటాయించారు. మూడవ ప్రణాళికలో అణుశక్తి రంగానికి 63.50 కోట్లు మాత్రమే కేటాయింపు జరిగింది.

వ్యవసాయ పరిశోధన రంగంలో కొత్తగా సంస్థల ఏర్పాటుకు అనుమతించారు. వ్యవసాయ విశ్వ విద్యాలయాల ఆధ్వర్యాన కేంద్ర పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేశారు.

అఖిలభారత స్థాయిలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సమన్వయ పూర్వక కృషిని కొనసాగిస్తుంది. నాల్గవ ప్రణాళికలో 44 కొత్త పథకాలను చేపట్టడం జరుగుతున్నది.

మెట్ట ప్రాంతాలలో కాయధాన్యాల పరిశోధక కృషికి హెచ్చు ప్రాధాన్యం లభిస్తుంది. మెట్ట సాగుపై కూడా పరిశోధన జరుగుతుంది.

వంటల కోత, నూర్పిడి, ఆహార ధాన్యాలపై కూడా పరిశోధన జరుగుతుంది.

సముద్ర జలాల ముంపుకు గురి అయ్యే 80 లక్షల ఎకరాలను సంబంధించిన సమస్యపైన, ఉప్పు నీటి నుంచి మంచినీటిని తయారుచేయడం గురించి కూడా పరిశోధన జరుగుతుంది.

జిల్లా మొత్తానికి విద్యుచ్ఛక్తి బంద్

నాగర్‌కోయిల్, మే 22— రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ఇంజనీర్స్ సామూహికంగా "కాజువల్‌లీవ్" వినియోగించుకోవడం ద్వారా సమ్మె చేయడంవల్ల కన్యాకుమారి జిల్లా మొత్తానికి మొన్న రాత్రి విద్యుచ్ఛక్తి బంద్ అయింది.

సమ్మె సందర్భంగా ముగ్గురు ఇంజనీర్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

వారి సమ్మె పరిణామంగా విద్యుచ్ఛక్తి సరఫరాకే కాకుండా టెలిసరఫరాకు కూడా అంతరాయం కలిగింది.

అధికార కాంగ్రెస్ వాగ్దానాలు

నీటి మూటలుగా మారాయని శ్రీ నీలమణిరెడ్డి విమర్శ

కటక్, మే 22— అధికారపక్షం కాంగ్రెసులో చేరినవారిలో హెచ్చుమంది నిరాశ చెందారని ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ (ఇండిపెండెంట్) అధ్యక్షులు శ్రీ నీలమణి రెడ్డి విన్న వించారు.

పార్టీ చీలికవలన బలం తగ్గినదని పార్టీకి సరైన నాయకత్వం లోపించిందని ఆయన వార్తా సభ్యులకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

అధికారపక్షం కాంగ్రెసునుంచి వైదొలగుతూ పి. సి. సి. విడుదలించిన తరువాత పార్టీ సభ్యులను కొత్తగా ఏర్పరిచిన ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి (ఇండిపెండెంట్) పరిపుష్టిగా వుండడానికి తీవ్రమైన కృషి కొనసాగుతున్నది.

సోషలిస్టు కార్యక్రమం అమలుకు పార్టీ పిలుపునిచ్చింది. అయితే చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని ఎవరికి గతిని అమలు జరపడం లేదని అన్నారు.

అభ్యుదయకర చర్యలు గైకొనాలని చేసిన వాగ్దానాలు నీటి మూటలుగా మారాయని ఆయన పేర్కొన్నారు.

విదేశాంగ విధానంలో మార్పు

ప్రధానికి 80 మంది ఎం.పి.ల మెమొరాండం

న్యూఢిల్లీ, మే 22— భారతదేశ గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసే విదేశాంగ విధానాన్ని అనుసరించాలని 80 మంది పార్లమెంటు సభ్యులు త్వరలో ప్రధానికి మెమొరాండం సమర్పించ సంకల్పించారు.

భారతదేశ ప్రయోజనాలకు అనుగుణమైన విధానాన్ని అనుసరించాలని వారు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు. మెమొరాండాన్ని నిన్న పత్రికలకు విడుదల చేశారు.

కంబోడియాలో అమెరికా జోక్యాన్ని ఖండిస్తూ సభ జరిగింది.

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఇండియా వియత్నాంలో దురాక్రమణ అంతమొందించడానికి చర్యలు గైకొనాలని మెమొరాండంలో కోరారు.

కేరళ ప్రభుత్వం పథకం రంగంలో పరిశ్రమలు ప్రారంభించడానికి గల అవకాశాల గురించి పరిశీలించడానికి శ్రీ కె. వి. రామకృష్ణ అయ్యర్ అధ్యక్షుడుగా ఒక కమిటీని నియమించినట్టు తిరువేంద్రం వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, మే 22—

వెండి 1 కిలోగ్రాము	504.00
10 గ్రాములు	5.07

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	520.00
పాలకొల్లులో	470.00
అమలాపురంలో	450.00

ధాన్యం (కొత్తది)

అక్కుంట్లు 75 కి. గ్రా.	40.00
వెలక్కట్లు	—

బియ్యం

అక్కుంట్లు (కొత్తది) 100 కి. గ్రా	86.00
వెంబట్లు (పాతది)	136.00

అపరాలు

కందులు	110.00
మినుములు	108.00
పెసలు	112.00
శనగలు	110.00
వేరుశనగకాయ	143.50
వేరుశనగ పప్పు	225.00
వేరుశనగ నూనె	613.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మే 22— శ్రీ కె. అయ్యప్రకాష్ రామ్ అండ్‌కో వారి వద్దనేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి ఫోన్: నెం. (43783).

(ధరలు 100 కె. జి. లకు)

బియ్యం			
సన్నబియ్యం	68.00	60.00	
పల్చబియ్యం	60.00	64.00	
పసుపు	370.00	375.00	
కందులు	120.00	135.00	
చిన్న కందులు	—	—	
ఎర్ర కందులు (చిన్నవి)	110.00	115.00	
పెసలు	115.00	120.00	
మినుములు	116.00	120.00	
శనగలు	108.00	110.00	
ఉలవలు	45.00	46.00	
బెల్లం	35.00	55.00	
నల్లజీలకర్ర	58.00	61.00	
తెల్లజీలకర్ర	44.00	48.00	
మెక్కజొన్నలు	65.00	68.00	
మిరపకాయలు	450.00	500.00	
చింతపండు	150.00	210.00	
ఎర్రగడ్డలు	135.00	170.00	
ఉల్లిగడ్డలు	20.00	25.00	
గోధుమలు	100.00	115.00	
ఎర్రగోధుమలు	—	—	
కుసుమలు	154.00	157.00	
నువ్వులు	260.00	300.00	
ఇలాతిపలుదులు (పెద్దవి)	255.00	260.00	
ఆముదాలు	130.00	133.00	
ప్రత్తి గింజలు	—	—	
పెద్ద కందిపప్పు	165.00	168.00	
చిన్న కందిపప్పు	145.00	150.0	
పెసరపప్పు	156.00	158.00	
మినపపప్పు	1 2.00	156.00	
శనగపప్పు	120.00	125.00	
తెల్లజొన్నలు	86.00	88.00	
నిలువనగపప్పు	128.00	130.00	



"బ్రిటిష్ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం విచారకరం"

భారత కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు ఘోష్ ప్రకటన

దక్షిణాఫ్రికా జట్టు పర్యటనను రద్దు చేసుకొనాలని విల్సన్ ప్రభుత్వం ఆదేశంపట్ల శ్రీ శ్రీరామన్ హర్షం

కలకత్తా, మే 22—

దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటనను బ్రిటిష్ క్రికెట్ కౌన్సిల్ అనుమతించడం విచారకరమని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎ. ఎన్. ఘోష్ పేర్కొన్నారు.

ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బ్రిటిష్ కౌన్సిల్ ప్రకటించినట్టు ఈ పర్యటన క్రికెట్ అభివృద్ధికి తోడ్పడకపోగా, దాని సర్వనాశనానికి దారితీయగలదని చెప్పారు.

అనవసరమైన ప్రతిష్ఠకోసం క్రికెట్ కౌన్సిల్ ప్రవర్తిస్తున్నదని, అది క్రికెట్‌కు మంచిదికాదని ఆయన అన్నారు.

దానివల్ల బ్రిటిష్ క్రికెట్ కౌన్సిల్‌తో ఇతర దేశాలకు గల సంబంధాలు దెబ్బతినగలవని, దానివల్ల అనూహ్యమైన పరిణామాలు సంభవించగలవని శ్రీ ఘోష్ చెప్పారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఆదేశాలపట్ల శ్రీ రామన్ హర్షం

ఇంగ్లండ్‌లో దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు పర్యటనను రద్దుచేయవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వం ఆదేశాలు పంపడం పట్ల భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. శ్రీరామన్ హర్షం వెలిబుచ్చారు.

కీన్యా ఒలింపిక్ సంఘం అధ్యక్షుని హెచ్చరిక

ఇంగ్లండ్‌లో దక్షిణాఫ్రికా జట్టు పర్యటించిన ఎడంలో ఎడింబరోలో జరగనున్న కామన్వెల్త్ క్రీడోత్సవాలలో తాము పాల్గొనబోమని కీన్యా ఒలింపిక్ కామన్వెల్త్ క్రీడల సంఘం అధ్యక్షుడు ముహెండీఎంబాతి చెప్పారు.

పరిపాలనా సంస్కరణల కమిషన్ నివేదికలు

ప్రభుత్వ నిర్ణయాలలో జాప్యం

బెంగుళూరు, మే 22— పరిపాలనా సంస్కరణ కమిషన్ నివేదికలపై కేంద్ర ప్రభుత్వం సత్వరం చర్యలు గైకొనాలని శ్రీ హెచ్. వి. కామత్ కోరారు.

పరిపాలనా సంస్కరణల సంఘం సభ్యుడైన శ్రీ కామత్ ఎత్తికలవారితో మాట్లాడుతూ కమిషన్ ఇప్పటికి 19 నివేదికలను సమర్పించినదని, అయితే ప్రభుత్వం మాత్రం నిర్ణయాలు గైకొనడంలో జాప్యం చేస్తున్నదని అన్నారు.

పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫారసులపై చర్యలను గైకొనడంలో తాము సూచించిన పద్ధతిని ప్రభుత్వం అనుసరించక పోవడంవలన ఈ చర్యలు ఏర్పడుతున్నవని అన్నారు.

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం పరిపాలనా సంస్కరణల కమిషన్ నివేదికలను ముందుగా పరిశీలించాలని తాము సూచించామని అన్నారు.

దక్షిణ భారత వర్తక వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ శ్రీనివాసన్ మే 21 వ తేదీన ఒక ప్రకటనచేస్తూ, వార్తా సంస్థలవలె భారతీయ భాషల చిత్రాలను దక్షిణాఫ్రికా మండలికి అనుమతించాలని సూచించినట్టు మద్రాసు వార్త.

జిల్లా మొత్తానికి విద్యుచ్ఛక్తి బంద్

నాగర్‌కోయిల్, మే 22— రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ఇంజనీర్స్ సామూహికంగా "కాజువల్‌లీవ్" వినియోగించుకోవడం ద్వారా సమ్మె చేయడంవల్ల కన్యాకుమారి జిల్లా మొత్తానికి మొన్న రాత్రి విద్యుచ్ఛక్తి బంద్ అయింది.

సమ్మె సందర్భంగా ముగ్గురు ఇంజనీర్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

వారి సమ్మె పరిణామంగా విద్యుచ్ఛక్తి సరఫరాకే కాకుండా టెలిసరఫరాకు కూడా అంతరాయం కలిగింది.

పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్ విడింపు

విద్యార్థి సంఘం అధ్యక్షుని విమర్శ

న్యూఢిల్లీ, మే 22— పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం పరిస్థితి మరింత క్షీణింపచేస్తుందని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. సుధాకర్ రెడ్డి నిన్న ఒక ప్రకటనలో అన్నారు.

పరీక్షలలో అవినీతికరమైన పద్ధతులను విద్యార్థులు అనుసరించడం, పర్యవేక్షకులపై దౌర్జన్య దాడులు దిగడం వంటి సమస్యలు శాంతిభద్రతల సమస్యగా పరిగణించడం పొరపాటని ఆయన అన్నారు.

కేంద్ర విద్యాశాఖ వైస్-ఛాన్సలర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రతినిధులతో వెంటనే సమావేశం ఏర్పాటుచేసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

చైనా - పాకిస్తాన్‌ల మధ్య కొత్త వాణిజ్యం ఒప్పందం

కరాచీ, మే 22 — పాకిస్తాన్, సింకియాంగ్ సరిహద్దులలో "సిల్క్ రూట్" పొడవున వాణిజ్యాన్ని మరింత అభివృద్ధి చేసుకొనడానికి సంబంధించిన ఒక ఒప్పందంపై పాకిస్తాన్, చైనాలు నిన్న సంతకాలు చేశాయి.

కడిచిన ఏడాదికంటె ఎక్కువ వాణిజ్యం జరుపడానికి ఈ ఒప్పందంలో అవకాశం కల్పించినట్టు అధికారులు చెప్పారు. కాని, ఏ మేరకు వాణిజ్యం జరిగేదీ వివరించలేదు

లైటు రూఫింగ్సు లి., మద్రాసు వారివే తయారుచేయబడి

ఇండ్లకు పశువుల పాకలకు కాలేజీ-స్కూలు షెడ్డులకు, పర్చూ షాపులకు, టూరింగు సినిమాహాళ్ళకు రైసుమిల్లులకు, పుగాకు బారన్లకు, గోడౌన్లకు కోళ్ళ ఫారములకు ప్రత్యేక శ్రద్ధతో వాడబడుచున్న

ఆస్బెస్టాస్ డోర్యా రేకులు

పి॥ శ్రీ॥ కొం॥ 42½ పై. (పన్నులు అదనం)

స్టాకిస్టులు ప్రదేశములు: గూడూరు • నెల్లూరు * బాపట్ల • చీరాలపేట • తెనాలి • విజయవాడ • గుడివాడ * [illegible] * భీమవరం * పాలకొల్లు • రణుకు * తాడేపల్లిగూడెం మరియు పైమాట రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు:

[illegible] జీ అండ్ కంపెనీ,

పన్నుకొన్న పైండువన్ గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్ నెం. 4979



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2 Editor : Narla Venkateswara Rao